# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 28 డిసెంబర్ 2023 16 పేజీలు


## అర్హులైన పేదలకు ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రజాపాలన




2లో...









## సింగరేణిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

- ఓటు హక్కును వినియోగించుకున్న 37,451 మంది ఓటర్లు
- నేనంటే నేనని చివర వరకు ఆసక్తికరమైన పోటీ

8లో...



## సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు

**అర్ధరాత్రి వరకు తేలని గుర్తింపు**

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి ఎన్నికల్లో మిశ్రమ ఫలితాలు వెలువడుతున్నాయి. సింగరేణి సంస్థ విస్తరించున్న ఆరు జిల్లాలోని 11 డివిజన్లలో రాత్రి 11.30గంటల వరకు వెలువరించిన ఫలితాల్లో మూడు డివిజన్లలో ఐఎన్‌టియుసి నాలుగు స్థానాల్లో విజయం సాధించగా, మూడు డివిజన్లలో ఎఐటియుసి విజయం సాధించింది.

2లో..



## మేడిపండు లా మేడిగడ్డ ప్రాజెక్టు

**మంథని - ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా లోప భూయిష్టంగా మారి లక్ష కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగి పోవటంతో ప్రజాధనం వృదా చేసి అవినీతికి బిఆర్ఎస్ ప్రభుత్వం పాల్పడిందని భావిస్తున్నారు.

- రేపు మేడిగడ్డకు రానున్న రాష్ట్ర మంత్రులు
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిని బయటపెట్టేందుకు రంగం సిద్ధం
- మేడిగడ్డ వద్ద భారీ భద్రత ఏర్పాటు చేసిన పోలీసులు



2లో...

## కేంద్ర పథకాలను వినియోగించుకోండి

- గ్రామాల్లో జరిగే అభివృద్ధి నిధులన్ని కేంద్రానివే
- ప్రజలకు అవగాహన కల్పించడమే వికసిత భారత్ సంకల్ప యాత్ర ఉద్దేశం
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్
- చింతకుంట వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్న బండి సంజయ్



2లో...

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** అర్హులైన వారందరూ కేంద్ర పథకాలను వినియోగించుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

# కేంద్ర పథకాలను వినియోగించుకోండి

మొదటి పేజీ తరువాయి..

ఈ యాత్ర సందర్భంగా వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. అర్హులైన వారంతా ఆయా అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా చింతకుంటలో నిర్వహించిన కార్యక్రమానికి బండి సంజయ్ విచ్చేశారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన ఉందా? లేదా? లబ్ధిదారులున్నారా? లేరా? ఏయే అభివృద్ధి పనులు చేస్తున్నారనే అంశాలపై ఆరా తీశార. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్, జీరో అకౌంట్, సుకన్య సమృద్ధి యోజన, ముద్ర రుణాలపై అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ప్రసంగించారు. గ్రామాల్లో ప్రతి ఇంట్లో పొద్దున లేచిన దగ్గర నుండి రాత్రి పడుకునే వరకు పేద ప్రజలకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీదే అని, ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తోందని, ఉపాధికి ఢోకా లేకుండా జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పిస్తోందని, గ్రామాల్లో రోడ్లు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు సహా అభివృద్ధి పనులకు కేంద్రమే నిధులిస్తోందని, రోడ్లు, లైట్లకు కేంద్రమే పైసలిస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని మారుమూల గ్రామాల్లోని అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు కూడా అర్థమయ్యేలా వివరించి పూర్తి అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించామని, అట్లాగే ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో వారిని అడిగి తెలుసుకోవాలని కోరారు. ఎందుకంటే



ప్రజల ఆలోచనలకు అనుగుణంగా, వారి అభ్యున్నతే లక్ష్యంగా మోడీ తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. అందుకోసం ప్రత్యేకంగా రథాలను, ప్రచార సామాగ్రిని కేంద్రం మీకు పంపించిందని, ఎల్ఈడీ రథాలు ఊరూరా తిరుగుతూ పోస్టర్లు, కరపత్రాల ద్వారా కేంద్ర పథకాలను ఇంటింటికీ తెలియజేయండని, కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతిమ లక్ష్యం ఒక్కటే అట్టడుగున ఉన్న ప్రతి పేదవాడికి సైతం ప్రభుత్వ ఫలాలు అందాలని, మారుమూలన ఉన్న గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని, తద్వారా భారత్‌ను నెంబర్ వన్‌గా తీర్చిదిద్ది విశ్వగురుగా మార్చాలన్నదే మోడీ లక్ష్యం అని అన్నారు. ఆ గొప్ప ఆశయానికి అండగా ఉండాలని, ప్రతి ఒక్కరిని కోరారు. ఈ లక్ష్యం నెరవేరాలంటే అధికారుల భాగస్వామ్యంతో పాటు మీడియా, మేధావుల, విద్యావేత్తల, స్వచ్ఛంద సంస్థల సహకారం అవసరం అని, వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాలని కోరారు.

# అర్హులైన పేదలకు ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రజాపాలన



మొదటి పేజీ తరువాయి..

**- 100 రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలు అమలు**
**- నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చెందేలా కృషి**
**- అధికారులు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలి**
**- ప్రజలకు అసౌకర్యం కలగకుండా ప్రజాపాలన సభలు నిర్వహించాలి**
**- నూతన ప్రభుత్వ హయాంలో అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా విధుల నిర్వహణ**
**- ప్రాజెక్టుల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు**
**- బియ్యం రీసైక్లింగ్ పాల్పడే వారి పట్ల అత్యంత కఠిన వైఖరి**
**- రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**కరీంనగర్, ప్రభాతవార్త** అర్హులైన పేదలకు ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌లతో కలిసి ప్రజాపాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సి న చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ పథకాలు తెలుసుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి అన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. గ్రామంలో నిర్వహించే ప్రజాపాలన సభ ముగిసిన తరువాత కూడా ప్రజలు పంచాయతీ కార్యాలయంలో జనవరి 6 వరకు తమ దరఖాస్తు సమర్పించే అవకాశం ఉందని, ఈ మేరకు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు జారీ చేయాలని మంత్రి ఉన్నతాధికారులకు ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ఎటువంటి సందేహాలు ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని, ప్రజా పాలన సమయంలో అధికారులు 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని వారికి వచ్చే అన్ని సందేహాలను నివృత్తి చేయాలని మంత్రి తెలిపారు. ప్రజలు ఎన్నుకున్న నూతన ప్రభుత్వంలో అవినీతికి ఎలాంటి ఆస్కారం ఉండదని, ప్రభుత్వ పథకాలు అర్హులకు అవినీతికి తావు లేకుండా అమలు జరగాలని, అధికారులు పూర్తి పారదర్శకంగా అవినీతి రహితంగా విధులు నిర్వహించాలని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటిపారుదల శాఖ ప్రాజెక్ట్‌ల పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటానని మంత్రి తెలిపారు. మంథనిలోని చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు, హుస్నాబాద్‌లోని గౌరవెల్లి ప్రాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేసే విధంగా ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కాళేశ్వరం ప్రాజెక్టులోనే మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను డిసెంబర్ 29న పరిశీలించడం జరుగుతుందని, అనంతరం వాటిపై విచారణ నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. పేద ప్రజలకు కేంద్రద రాష్ట్ర ప్రభుత్వాలు కిలో బియ్యంపై రూ.30 కొనుగోలు చేసి లబ్ధితదారులకు ఇస్తున్నామని, రేషన్ బియ్యం నాణ్యత పెంచే విధంగా అవసరమైన చర్యలు ప్రభుత్వం చేపడుతుందని, అదే సమయంలో కొంతమంది మిల్లర్లు, ఇతర దళారులు కలిసి రేషన్ బియ్యం రీసైకిలింగ్‌కు పాల్పడుతున్నారని, వారి పట్ల ఇకపై నూతన ప్రభుత్వం అత్యంత కఠిన వైఖరి అవలంబిస్తుందని, రేషన్ రీసైక్లింగ్ ప్రక్రియ వెంటనే నిలిపివేయాలని మంత్రి హెచ్చరించారు. నిరుపేదలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చెందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడిన 2 రోజుల్లోనే రెండు గ్యారెంటీలను అమలు చేశామని, ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారంటీలను తూచా తప్పకుండా అమలు చేసే కార్యాచరణ ప్రభుత్వం ప్రారంభించిందని, అర్హులందరికీ పథకాలు వర్తింప చేసేందుకు డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ప్రజాపాలన గ్రామసభల సమయంలో ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులు సమర్పిస్తే వాటిని ప్రత్యేక కౌంటర్ల ద్వారా సేకరించి పరిశీలించాలని, జిల్లా యంత్రాంగం పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చిన ఏ ఒక్క దరఖాస్తు తిరస్కరించ వద్దని మంత్రి అన్నారు. రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పాలనలో మార్పు కావాలని ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని, మార్పు కావాలని ఆకాంక్షించిన వారిలో ప్రభుత్వ ఉద్యోగుల సైతం అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రజలు ఆకర్షించిన మార్పును వారికి అందించే దిశగా, పేదవాడి ముఖంలో చిరునవ్వు వచ్చే విధంగా ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజులలో రెండు గ్యారెంటీలను అమలు చేశామని, మహిళలకు అందించిన ఆర్టీసీ బస్సు లో ఉచిత ప్రయాణంలో భాగంగా ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 4 కోట్ల జీరో టికెట్స్ జారీ చేయడం జరిగిందని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే దరఖాస్తు దారులను చిరునవ్వుతో స్వాగతించాలని, ప్రతి కేంద్రంలో నిర్లక్ష్యరాస్యుల కోసం సహాయకులను ఏర్పాటు చేయాలని, దరఖాస్తుల స్వీకరణ సజావుగా జరిగే వవిధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించి సిటిజన్ చార్టర్‌ను ప్రవేశ పెడుతుందని, ప్రజలకు నిర్దిష్ట కాలంలో సేవలను లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు వస్తే టోకెన్లు జారీ చేయాలని మంత్రి సూచించారు. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో ఉన్న 16 మండలాలోని 313 గ్రామ పంచాయతీలలో, 4 మున్సిపాలిటీలలో 1 మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 146 వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించేందుకు 170 బృందాలను సిద్ధం చేసి వారికి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలో ఉన్న 4 అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేక అధికారులను, మండల ప్రత్యేక అధికారులను నియమించామని, ప్రజా పాలన కార్యక్రమం సజావుగా అమలు చేసేదిగా వారు పర్యవేక్షిస్తారని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీఓ ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి బృందం రోజుకు రెండు గ్రామాల చొప్పున పర్యటించి, ప్రతిరోజు ప్రతి బృందం ఉదయం 8 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు షెడ్యూల్‌లో గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుందని అన్నారు. ప్రజాపాలన సభ నిర్వహణకు అవసరమైన త్రాగు నీరు, కుర్చీలు, అవసరమైన బల్లలు, టెంట్ మొదలగు మౌలిక సదుపాయాలు కల్పించామని, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేసామని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమం వద్ద మహిళలకు వృద్ధులకు దివ్యాంగులకు ప్రత్యేక లైన్లు ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల సంజయ్ రావు, డాక్టర్ సంజయ్ కుమార్, చింతకుంట విజయరమణరావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి, పోలీసు ఉన్నతాధికారులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని తహసిల్దార్‌లు, ఎంపీడీఓలు, మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపండు లా మేడిగడ్డ ప్రాజెక్టు

మొదటి పేజీ తరువాయి..



కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ అవినీతిని ప్రజల ముందు ఉంచటానికి గాను ఈనెల 29న మేడిగడ్డకు రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కమార్‌రెడ్డి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో వచ్చి మేడిగడ్డ లోపాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార ప్రజలకు వివరించనున్నారు. మంథని నియోజకవర్గంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ ప్రాజెక్టుకు రేపు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ,పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు కుంగిపోయిన మేడిగడ్డ బ్యారేజీని ఇరిగేషన్ అధికారులతో కలసి పరిశీలించనున్నారు. ఇక్కడ మంత్రులు ఇచ్చే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌పైన రాష్ట్ర స్థాయిలో ప్రజలు ప్రతిపక్ష నాయకులు ఎదురు చూస్తున్నారు. మంథని నియోజకవర్గంలో ఉన్న కాళేశ వ్రరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల పైన పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఈఎన్‌సి వెంకటేశ్వర్ల ద్వార పూర్తి సమాచారాన్ని సేకరించటంతో పాటు గత వారం రోజులుగా మాజీ ఇంజనీర్లు ఇతర నిపుణులతో కలసి ప్రజెంటేషన్‌ను రూపొందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హాయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు స్థానంలో కాళేశ్వరం ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించటం మూలంగా ఎవరికి లాభం జరిగింది అదేవిధంగా ప్రాణహిత కట్టి ఉంటే ఎంతమేరకు లాభం జరిగేది అనే అంశంపైన మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పపర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వార రాష్ట్ర ప్రజలకు వివరించనున్నారు. లక్షకోట్ల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు కొత్తగా రాష్ట్రంలోఎంత ఆయకట్టుకు సాగునీరందించారని ఈ ప్రాజెక్టు ద్వార సాగునీరు అందిన ఒక్కొక్క ఎకరానికి నీళ్లు ఇవ్వటానికి అయ్యే ఖర్చు ఎంత మొదలైన అంశాలను మంత్రులు వివరించనున్నారు. కాళేశ్వరం ప్రాజెకు టకు సంబంధించిన హెడ్‌వర్క్‌లు పూర్తి చేసిన తరువాత ఏమేరకు నీటిని ఎత్తిపోశారు. ఎంత మేరకు నీటిని సముద్రంలోకి వదిలేశారో వాటి వివరాలు ప్రజలకు వివరించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం డిజైన్ నిర్వాహణలో లోపాలతో పాటు గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను వెల్లడించనున్నారు. అక్టోబర్ 21న మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా తరువాత రోజునే అన్నారం బ్యారేజీ వద్ద సిపేజీ బుంగలు ఏర్పడిన విషయం తెలిసిందే.వీటిని పరిశీలించిన జాతీయ డ్యాంసేఫ్టీ అథారిటీ ఈ బ్యారేజీ ఏమాత్రం సురక్షితం కాదని డిజైన్‌చేసిన విధంగా నిర్మాణం జరుగలేదని నిర్వాహణలో లోపాలు ఉన్నాయని వారు స్పష్టం చేసిన విషయం అందరికి తెలిసిందే. ఈ నేపథ్యంలో మం త్రులు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించే క్రమంలో నిర్మాణ సంస్థలకు చెందిన ప్రతినిధులు, సబ్‌కాంట్రాక్టర్లు అదేవిధంగా నిర్మాణంతో సంబంధం ఉన్న అధికారులు తప్పనిసరిగా ఉండాలని ఈఎన్‌సి జనరల్‌ని మంత్రులు ఆదేశించారు. కాగా రేపు మంత్రులు మేడిగడ్డ బ్యారేజీపైన ఇచ్చే వవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో మేడిగడ్డ బ్యారేజీ కాళేశ్వరం ప్రాజెక్టు మేడిపండు కథలా మారుతుందా అని రాష్ట్ర ప్రజలు వేచి చూస్తున్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో మేడిగడ్డ బ్యారేజీ పరిసర ప్రాంతాల్లో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మేడిగడ్డ బ్యారేజీకి వెళ్లే దారులను పోలీసులు ఆధీనంలోకి తీసుకున్నారు.

## సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో
# మిశ్రమ ఫలితాలు

మొదటి పేజీ తరువాయి..

ఇప్పటి వరకు సాధించిన దాంట్లో కొత్తగూడెం (కార్పొరేట్), ఇల్లందు, మణుగూర్, ఆర్జీ 3 నాలుగు డివిజన్లలో ఐఎన్‌టియుసి విజయం సాధించగా, బెల్లంపల్లి, ఆర్జీ 1, 2 డివిజన్లలో ఎఐటియుసి విజయం సాధించినట్లు రిటర్నింగ్ ఆఫీసర్లు ప్రకటించారు. కాగా శ్రీరాంపూర్ డివిజన్ పెద్ద డివిజన్ కావడంతో ఓట్ల లెక్కింపు ఆలస్యం జరిగే అవకాశం ఉందని, అలాగే భూపాలపల్లి డివిజన్లలో కూడా ఓట్ల లెక్కింపు ఆలస్యమవుతుందని బావిస్తున్నారు. మొత్తం మీద అర్ధ రాత్రి దాటే వరకు ఫలితాలు వచ్చే అవకాశాలు కనిపించడం లేదు. ఏది ఏమైనా ఈసారి జరిగిన ఎన్నికల్లో ఊహకందని స్థాయిలో టిబిజికెఎస్, హెచ్ఎంఎస్, బిఎంఎస్, సిఐటియు ఫలితాలు వెలువడటం గమనార్హం. కొన్ని ప్రాంతాల్లో సిఐటియు అధికంగా వస్తుందని అంఛనాలు వేసినప్పటికీ ఆ పార్టీ తక్కువ స్థాయిలో ఓట్లు సాధించడం కార్మికులు జీర్ణించుకోలేకపోతున్నారు.

# పంచాయతి కార్యదర్శి మృతితో విషాదం

**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని తీగలవేణి గ్రామపంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న రామగిరి శ్రీనివాస్ ఈనెల 26 రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉద్యోగ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆయన విధులు నిర్వహించిన గ్రామాల్లో పలువురిని విశాదానికి గురిచేసింది. నర్సంపేటకు చెందిన రామగిరి శ్రీనివాస్ పదిహేనేళ్ల క్రితం గూడూరు గ్రామపంచాయతి కార్యదర్శిగా కొన్ని సంవత్సరాలు విధులు నిర్వహించాడు. ఆ తర్వాత అయోధ్యాపురం పంచాయితి కార్యదర్శిగా విధులు నిర్వహించి సంగెం మండలానికి బదిలీపై వెళ్లి అక్కడి నుండి దోర్నకల్, బయ్యారం మండలాల్లో పని చేసారు. ఆ తర్వాత తిరిగి గూడూరు మండలానికి బదిలీపై వచ్చిన శ్రీనివాస్ భూపతిపేట, అప్పరాజుపల్లి గ్రామాలలో పని చేసి ప్రస్తుతం తీగలవేణి పంచాయతి కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా ఈనెల 26 రాత్రి నర్సంపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీనివాస్ తీవ్రంగా గాయపడి మృతి చెందగా ఆ విషయం తెలుసు కున్న



మండల పరిషత్ ఉద్యోగులు, పంచాయతి కార్యదర్శులు, పంచాయతి సిబ్బంది గిగ్భ్రాంతికి గురయ్యారు. కాగా బుధవారం వీరంతా నర్సంపేటకు తరలివెళ్లి శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పిచారు. మండల పరిషత్ కార్యాలయ సూపరిండెంట్ కరణ్‌సింగ్‌తో పాటు సిబ్బంది శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల ఖర్చు కింద ప్రభుత్వం ఇచ్చే మొత్తాన్ని వారికి అందజేసారు.

## రోడ్డు ప్రమాదంలో తీగల వేణి గ్రామ కార్యదర్శి మృతి



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని తీగలవేణి గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ నర్సంపేట పట్టణ సమీపంలో మంగళవారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వరంగల్ వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మహేశ్వరం సమీపంలో గురు తెలియని వాహనం ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయం కాగా అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన మహిళా సమన్వయ సమితి సభ్యులు



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డిని బుధవారం మహిళా సమన్వయ సమితి సభ్యులు గౌరవపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రజనీ భారతి, కార్యదర్శి గొర్రె రాధ, ఎస్కే కాజాబి, జాటోతు ఉష, సుంకరనేని జానకి, వజినపెల్లి శారద, కోమటి సరోజన, తక్కెళ్లపల్లి ఉమాదేవి, ఎస్‌కె వహీదా, గోపాలపు పద్మ, వడ్లకొండ స్వరూప, ముత్యాల జ్యోతి, కాజీపేట అనిత, శంకరబోయిన యశోద, సుందరగిరి పుష్పలీల, బొంకూరు హైమా, దాసరి రమణ, చిప్ప మంజుల, మండల కాంతమ్మ, ఒడెల రాజేశ్వరి, పావని, మహిళా సమన్వయ సమితి మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌కు ప్రజాసంఘాలు,విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘన సన్మానం



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఇటీవల కాలంలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మల్లం నవీన్‌ని ప్రజా సంఘాల నాయకులు డాక్టర్ గద్ద వెంకటేశ్వర్లు, ఎంఎస్‌పి వరంగల్ జిల్లా అధ్యక్షులు కల్లపెల్లి ప్రణయ్‌దీప్ మాదిగ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెళ్లి శాలువా బొకేతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం తమరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటి వీరప్రకాష్, ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్, శ్రీకాంత్, మనోహర్, ప్రదీప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులు ప్రారంభం



**నల్లబెల్లి, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని గోవిందపూర్‌శివారులో నల్లమట్ మత్తడి నుండి పంట కాల్వల పూడికతీత పనులను ఆయకట్టు రైతులకు రెండో పంటకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో వారి స్పెషల్ గ్రాంట్ నుండి సుమారు 8లక్షల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించాలని నర్సంపేట శాసన సభ్యులు మాధవరెడ్డి ఆదేశించడంతో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతిరెడ్డి, ఐబి డీఈ రవి, ఏఈఈ పవిత్ర పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు వైనాల అశోక్, ఇస్తారు శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెష్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్, నాయకులు పూల్‌సింగ్, ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు అజ్మీర తిరుపతి, ఒళ్లే పైడి, చెంచు కుమారస్వామి, బైరి వెంకన్న, నాయకులు సుదర్శన్, రవీందర్‌రావు, మొగిళి వెంకటేశ్వర్లు, అనిల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతిని కలిసిన కళాకారులు



**నర్సంపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు టీం లీడర్ నెల్లూట్ల సుమన్ తాళ్ల సునీల్ పడిదం రాజేందర్ యోచన బరిగెల రవీందర్, గాదెపాక బాబు తదితరులు పాల్గొన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించారు. ఆరు గ్యారంటీ పథకాలను పల్లె పల్లెనా ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరుస్తామని అన్నారు. టీమ్ లీడర్ నెల్లూట్ల సుమన్, తాళ్ల సునీల్, పడిదం రాజేందర్, యోచన, బరిగెల రవీందర్, బాబు పాల్గొన్నారు.

## గ్రామాలవారిగా ప్రజాపాలన వివరాలు ఇవే

**చెన్నారావుపేట, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని గ్రామాల వారిగా నిర్వహించే తేదిల వివరాలను ఎంపిడివో భారతి వెల్లడించారు. ఈ నెల 28న అమీనాబాద్ ఉప్పరపల్లి, కోనాపురం, కాల్‌నాయక్‌తండా అలాగే 29న పాపయ్యపేట, జీడిగడ్డతండా, ఖాదర్‌పేట, గొల్లపల్లి, 30న బోజర్వు, అక్కల్‌చెడ, లింగగిరి అలాగే జనవరి 2న అమృతండా, ధర్మతండా, జల్లి, కందిగడ్డతండా, 3న బోడమాణిక్యతండా, తోపనగడ్డతండా, శంకరం తండా, బాపునగర్, పదహారుచింతల్‌తండా, నాలుగున పుల్లయ్యబోడు తండా, లింగాపురం, చెరువుకొమ్ముతండా, అమృతండా, 5న జోజిపేట నారాయణతండా, సూర్యపేటతండా, గొల్లబామతండా, పత్తినాయక్‌తండా, 6న ఎల్లాయిగూడెం, చెన్నారావుపేట, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల వారిగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ఉదయం 8 నుండి 12గంటల వరకు తిరిగి 2 నుండి 6గంటల వరకు నిర్వహించాలని ఎంపిడివో పేర్కొన్నారు. ఇందుకు పంచాయతీ కార్యదర్శులు అందుబాటులో ఉంటూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

## నేరాలు-దారుణాలు

### పురుగులమందు తాగి ఆత్మహత్య



**గూడూరు, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మండలంలోని రాళ్లవాగు దస్రుతండాకు చెందిన బాదావత్ ఈరమ్మ (49) బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. తండా వాసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. ఈరమ్మ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో భాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స పొందుతోంది. ఇటీవల శస్త్రచికిత్స కూడా చేయించుకున్న ఈరమ్మ శారీరకభాధలను భరించలేక ఇంట్లో పురుగులమందు తాగిందని, వెంటనే చికిత్సకై ఆసుపత్రికి తరలించగా ఆమె అప్పటికే మృతి చెందినట్లు చెప్పారని తండావాసులు తెలిపారు. కాగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించినట్లు గూడూరు పోలీసులు తెలిపారు.

## నేతకాని కులస్థులు ఐకమత్యంతో ముందుకు సాగాలి

**-బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాలారెడ్డి**



**కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

నేతకాని కులస్థులు ఐకమత్యంతో ముందుకు సాగాలని బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి జాడీ బాలారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం కాటారం మండలకేంద్రంలోని నేతకాని కులసంఘ నాయకులతో బాలారెడ్డి కలిసి మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో నేతకాని కులానికి చెందిన నేతకాని ఓటర్లు 2.5లక్షల ఓట్లు కలిగి ఉన్నారని, నేతకాని కులస్థులు ఐకమత్యంతో ముందుకెళ్లాలని అన్నారు. నేతకాని కులస్థులను బిజేపి అధిష్టానం గుర్తించి పెద్దపల్లి పార్లమెంట్‌కు బిజేపి పార్టీ నుండి పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరారు. నేతకాని కులస్థులు రాజకీయంగా ఎదుగుదలకు బిజేపి పార్టీ సహకరించాలని అన్నారు. నేతకానీలు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల అధ్యక్షులు కామర లక్ష్మణ్ నేతకాని, నాయకులు కొండగోర్ల గట్టయ్య, దుర్గం తిరుపతి, కొండగోర్ల అర్జున్, కోండగోర్ల రవి, బాడిశ సమ్మయ్య, గంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



**మహాముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు మంజూరైన 61చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీ ఫ్లోర్ లీడర్, జడ్పీటీసీ లింగమల్ల శారధ-దుర్గయ్య హాజరయ్యారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ శ్రీనివాస్, నాయబ్ తాసీల్దార్ సందీప్, నర్సింగాపూర్ సర్పంచ్ లక్కిరెడ్డి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతం.. అమోఘం... శ్రీఅయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం

**-కనుల పండువగా హరిహరసుతుని పడిపూజ**
**-స్వామియే శరణం అయ్యప్ప అంటూ మారుమ్రోగిన ఆలయం**
**-వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

కోరుట్ల, ప్రభాతవార్త





స్వామి శరణం, అయ్యప్ప శరణం, భగవాన్ శరణం, భగవతీ శరణం అంటూ భక్తుల స్మరణతో శ్రీఅయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అద్భుతం ఆమోఘంగా సాగింది. కేరళలోని శబరిమలలో నిర్వహించే మండలపూజలో భాగంగా పట్టణంలోని శ్రీ అయ్యప్ప, జ్ఞాన సరస్వతి, శనైశ్చర ఆలయంలో హరిహరసుతుని పడిపూజ మహోత్సవం బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు పాలెపు రామకృష్ణశర్మ వైదిక నిరా ్వహణలో గణపతి, సుబ్ర హ్మణ్య, అయ్యప్ప స్వామి ఉత్సవ మూర్తు లకు పంచామృతాభిషేకాలు, పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టాదశ కళశాభిషేకం చేపట్టారు. ముందుగా ఆలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వ కుంట్ల సంజయ్ కుమార్ ప్రారంభించారు. మహా పడిపూజలో భాగంగా ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ చేతుల మీదుగా దివ్యపదునెట్టంబడి పూజ నిర్వహించారు. ఈ మహా జాతర వేడుకల్లో పట్టణంతో పాటూ పరిసర గ్రామాల నుండి వేలాది మంది భక్తులు పాల్గొనగా, స్వామియే శరణం అయ్యప్ప నామస్మరణతో ఆలయమంతా మారు మ్రోగి పోయింది. స్వామివారిని రథంపై అలంకరించి ఆలయం చుట్టూ రథోత్సవం నిర్వహించి, మహిషిని సంహరించారు. నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్‌లను ఆలయ పక్షాన స్వామి వారి శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో ్ల స్వామి వారికి శ్రీవేంకటేశ్వరాలయం, శ్రీఅష్టలక్ష్మీ ఆలయం, శ్రీమహదేవస్వామి ఆలయాలతో పాటూ శభరీష సేవాసమితి, క ంఠేశ్వరసేవా సమితి, హరిహరపుత్ర నిలయం సభ్యులు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కోరుట్ల సీఐ ప్రవీన్‌కుమార్, కోరుట్ల ఎస్సై కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడ్‌హక్ సభ్యులు, అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## పలువురిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ 14వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ నాయకులు నలువాల శంకర్ కుమారుడు నలువాల మణికంఠ ఆత్మహత్య చేసుకొని మరణించగా వారికుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో నాయకులు కూతురు శేఖర్,ఎనుగుల భూమయ్య,కౌన్సిలర్లు పంబాల రామ్‌కుమార్,వంశీ,పురెళ్ల శ్రీనివాస్,అది రాకేష్,తదితరులు ఉన్నారు.జగిత్యాల రూరల్ మండల అంతర్ గ్రామానికి చెందిన కొమ్ముల రాజు నానమ్మ కొమ్ముల రాజవ్వ ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని మరణించగా వారికుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.

## ప్రజా పాలన సన్నాహ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో కరీంనగర్, జగిత్యాల,పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల ప్రజాప్రతినిధులు అధికారులతో ప్రజాపాలనపై ముందస్తు సన్నాహక సమావేశంలో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్‌కుమార్.

## ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను కలిసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ జగిత్యాల ఎమ్మెల్యేగా రెండవ సారి గెలిచిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల రూరల్ మండలం గ్రామపంచాయతీ కార్యదర్శులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు పాత్ర చాలా కీలకం అన్నారు.గత ప్రభుత్వంలో గ్రామసర్పంచ్, ఉపసర్పంచ్,పంచాయతీ కార్యదర్శుల కృషితోనే స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయస్థానంలో జగిత్యాల రెండవస్థానంలో ఉందన్నారు.పంచాయతీ కార్యదర్శుల జీతాన్ని 15వేల నుండి 29 వేలకు పెంచిన ఘనత కెసిఆర్‌దేనన్నారు.తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను గ్రామ సభలలో అర్హులు అందరికీ అందే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులతో పాటు కార్యదర్శులు తీసుకోవాలని అన్నారు.అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని,ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా అన్నారు.

# కోరుట్ల వార్త



## నేటి నుండి ప్రజా పాలన గ్రామ సభలు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలో నేటి నుండి ప్రజా పాలన గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో పుల్లయ్య తెలిపారు. 28న రాంబద్రునిపల్లి, ఐత్‌పల్లి, నర్సింహునిపేట, 29న మ్యాకవెంకయ్యపల్లి, మద్దులపల్లి, నంచర్ల, 30న సుద్దపల్లి, పెగడపల్లి, నందగిరి, పిబ్రవరి 2న నామాపూర్, వెంగళాయిపేట, రాజారాంపల్లి, 3న లింగాపూర్, ఆరవెల్లి, ఎల్లాపూర్, 4న దోమలకుంట, ల్యాగలమర్రి, కీచులాటపల్లి, 5న ఏడుమోటలపల్లి, బతికపల్లి, దేవికొండ, 6న రాములపల్లి, శాలపల్లి గ్రామాలలో గ్రామ సభలు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తామని తెలిపారు. ఆయా గ్రామ సభలలో టీమ్ లిడర్లగా తహసీల్దార్ పారూఖ్, ఎంపిడివో పుల్లయ్య, ఎంపివో మహేంధర్‌లు వ్యవహరిస్తారని తెలిపారు.

## మృతి చెందిన మహిళ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మల్యాల, ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంకు చెందిన బావు లత అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను ఆదుకోవాలని పలువురు మహిళ సంఘ సభ్యులు మల్యాలలోని ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దొంతరవేణి శేఖర్ ని సంప్రదించగా ఈ మేరకు స్పందించిన శేఖర్ బుధవారం సంబంధిత మహిళ కుటుంబ సభ్యులకి రూ. 10016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ కుటుంబ సభ్యులను ఆదుకోవడానికి తన వంతు సహాయం చేసిన శేఖర్ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సునీల్, దత్తు, కీసరి గణేష్, గడుగు గంగా, నర్సయ్య, ఉంగరాల రాకేష్, నరింగుల అనిల్, గుడిసె అలంకార్, బొజ్జ నర్సయ్య పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించడమే లక్ష్యం

### - సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీంధర్

రుద్రంగి ప్రభాతవార్త :

చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడమే లక్ష్యమని సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీంధర్ అన్నారు. బుధవారం రుద్రంగి మండలం మానాల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో సీనియర్ సివిల్ జడ్జి సత్తు రవీంధర్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశ నుండే చట్టాలను తెలుసుకోవాలన్నారు. నిరుపేదలకు ఉచిత న్యాయం అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యకమ్రంలో ఐసీడీఎస్ సీడీపీఓ సుచిరిత, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, న్యాయవాదులు గడ్డం సత్యనారాయణ, గంగారాజు, రామేష్, డిహబ్ కార్యదర్శి త్రివేణి, సఖీ లీగల్ ప్రతినిధి అంజలి, లోక్ అదాలత్ సభ్యులు రామరాజు, లీగల్ ఎయిడ్ ప్రతినిది శ్రీనివాస్‌లతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి

**నాబార్డు డిడియం మనోహర్‌రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



మహిళ స్వశక్తి సంఘాల సభ్యులు అందివచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాబార్డు డిడియం మనోహర్‌రెడ్డి అన్నారు.జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల గ్రామంలో హైదరాబాద్‌కి చెందిన స్పందన ఎన్.జి.వో,నాబార్డు ఆధ్వర్యంలో ఉచిత ఫ్యాషన్ డిజైనింగ్‌లో శిక్షణ తరగతులను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా స్వశక్తి సంఘాల సభ్యులకు స్పందన సొసైటీ వారు ముందుకు రావడం సంతోషదాయకమని,నాబార్డు కూడా ఇందుకు సహకారాన్ని అందివ్వడం జరుగుతుందని అలాగే గ్రామీణాభివృద్ధి శాఖ వారి సహకారాన్ని తీసుకొని ఇట్టి కార్యక్రమాలను చేయడం జరుగుతుందని అన్నారు.స్పందన సంస్థ ఆర్గనైజర్ శోభారాణి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో గ్రామీణ మహిళల అభివృద్ధి కోసం వివిధ రకాల ఉచిత శిక్షణలు ఇవ్వడం జరుగుతుందని,శిక్షణ కాలం 15 రోజులు ఉంటుందని,శిక్షణ సమయంలో భోజనం,గౌరవ భత్యంతో పాటు శిక్షణ పూర్తి అయ్యాక నాబార్డు వారి ధృవీకరణ పత్రం అందజేయడం జరుగుతుందని అన్నారు.టి లైఫ్ జిల్లా ఆర్గనైజింగ్ పొన్నాల శిరీషరెడ్డి,సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ ఎంపిటిసి సౌజన్య తిరుపతి,ఉపసర్పంచ్ సునీత నరేష్,ఎపియం వోదెల గంగాధర్,సిసిబి రవీందర్,వివోఏలు రమ,జయ,కవిత,చంద్రకళ,అధ్యక్షురాలు జ్యోతి తోపాటు 30 మంది శిక్షణ తీసుకునే మహిళలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను సన్మానించిన బిసి నాయకులు

**బిసిల సమస్యలు పరిష్కరించాలని వినతి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను జగిత్యాల జిల్లా బిసి సంక్షేమ సంఘం నాయకులు వేములవాడలో బుధవారం సన్మానించారు.ఈ సందర్భంగా బిసిల సమస్యలు పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారని బిసి నాయకులు తెలిపారు.బిసిల న్యాయమైన డిమాండ్లను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలని, రాష్ట్రంలో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యలపై వలు డిమాండ్లను రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని బిసి సంక్షేమ సంఘం నాయకులు ప్రభుత్వ విప్‌ను కోరారు.బిసిలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని,బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని జనగణనతో బిసిల కులగణన చేయాలని బిసి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు ఇవ్వాలని,అద్దె భవనాలలో నడుస్తున్న బిసి వసతి గృహాలకు పక్కా భవనాలను నిర్మించాలని ప్రభుత్వ విప్‌ను బిసి నాయకులు ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య,బిసి సంక్షేమ సంఘం జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్,బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు జాజాల రమేష్,జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బండారి వెంకటేశ్వర్లు బిసి నాయకులు పాల్గొన్నారు.

# పూడూర్ మండల సాధన కమిటీ సమావేశం

**పూడూర్ మండల సాధన కమిటీ కన్వీనర్‌గా బండ రవీందర్‌రెడ్డి**

కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలంలోని పూడూర్ గ్రామాన్ని మండలం ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం పూడూర్ గ్రామంతో పాటు పరిసర గ్రామాలు అనగా గౌరవపురం,నరసింహులపల్లి, అప్పారావుపేట,తురక కాశీనగర్ నమిలికొండ, శ్రీరాములపల్లి,తిప్పాయపల్లి,నల్లగొండ,చెప్యాల 10 గ్రామాలతో కలిపి పూడూర్ మండల కేంద్రంగా నూతనంగా మండల ఏర్పాటు చేయాలని కోరుతూ 10 గ్రామాల ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల వివిధ పార్టీల ప్రముఖులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఇట్టి సమావేశంలో పలువురు మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం కొరకు పూడూర్ మండల కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు కోరడం జరిగింది.అనంతరం మండల సాధన జెఎసి కమిటీని ఎన్నుకోవడం జరిగింది.కన్వీనర్‌గా బండ రవీందర్‌రెడ్డి, యూత్ కన్వీనర్‌గా కునవేణి రాజశేఖర్,లతో పాటు పలువురు సభ్యులును ఎన్నుకున్నారు.ఇట్టి కార్యక్రమంలో వలు గ్రామాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల



నాయకులు,యువజన సంఘాల ప్రతినిధులు, విద్యావేత్తలు,మేధావులు,యువకులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని 17,18,19,20,36,37వ వార్డులకు గాను జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో అధికారులతో కలిసి పాల్గొన్న బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు,కౌన్సిలర్ అనుమల్ల కృష్ణహరి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్స్ ఎసిఎస్ రాజు,అరవ లక్ష్మి,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి,పట్టణ ఉపాధ్యక్షులు గాదాసు రాజేందర్,భైరి రాజేందర్‌గౌడ్,కాసారపు శ్రీనివాస్‌గౌడ్,బిట్టు,కట్ట మారుతి,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్స్ సంఘం నూతన కమిటీ ఏర్పాటు..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

తెలంగాణ మైనార్టీ గురుకులాల ప్రిన్సిపాల్స్ సంఘం నూతన కమిటీని బుధవారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నిక జరిగింది.సంఘం నూతన అధ్యక్షులుగా కె.విద్యాసాగర్,ప్రధాన కార్యదర్శిగా సయ్యద్‌తాజుద్దీన్,ఉపాధ్యక్షులుగా లావణ్యరెడ్డి,ఆడిట్ సభ్యులుగా పి.సంపత్,నిర్మల,కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జీగా వీర్ల మహేశ్,జిల్లా కార్యవర్గ సభ్యులుగా సరితా లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వీర్ల మహేశ్ మాట్లాడుతూ మైనార్టీ విద్యార్థుల సంక్షేమం కోసం మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేయడం జరిగిందని,వాటీ అబివృద్ధికి సంఘం కృషి చేస్తుందని వీర్ల మహేశ్ తెలిపారు.నూతనంగా ఎన్నికైన కె.సురేశ్,మహేశ్,సరిత,పి.సంపత్ లను కరీంనగర్ జిల్లా గురుకులాల ప్రిన్సిపాల్స్ అబినందించారు.

## జగిత్యాల వార్త

# విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సు నడపాలి

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనువాద నందు**

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఎబివిపి జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మనువాద నందు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు బస్సుల వల్ల సమస్యలు ఎదురుకుంటున్నారన్నారు.బస్సులు సమయానికి రాక కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని,అదే విధంగా సామార్థ్యానికి మించి ప్రయాణికులు విద్యార్థులు ప్రయాణం చేస్తున్నారని అన్నారు.దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని,విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.విద్యార్థుల కళాశాల సమయం దృష్టిలో పెట్టుకొని సరైన సమయానికి బస్సులు నడపాలని వారు డిమాండ్ చేశారు.అదే విధంగా సామార్థ్యానికి మించిన ప్రయాణం చేస్తున్నారని అందుకు గాను బస్సుల సంఖ్య పెంచాలని లేదా విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు పంచాల వికాస్,నరేంద్ర,నితిన్‌లు పాల్గొన్నారు.

# నేడు ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభం

ధర్మపురి,ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ గురువారం ప్రారంభిస్తామని మున్సిపల్ కమిషనర్ రమేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వం అందించే 6 గ్యారంటీ పథకాల లబ్ది కోసం ప్రజలు అందించే ధరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో వైభవంగా మండల పూజ

ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి క్షేత్రంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం మండల పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.దేవాలయం వ్యవస్థాపకులైన భీమనాతి అశోక్,మంగ దంపతుల ఆధ్వర్యంలో గురుస్వామి పెండ్యాల బాలకృష్ణ నేతృత్వంలో పడిపూజ నిర్వహించారు.అయ్యప్ప దీక్షపరులు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పూజ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు.ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆలయాన్ని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులను అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,ఆశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అన్నదాన ముడిసరుకు దాతలకు సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక మాసంలో అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ చేసుకోగా స్వాముల కోసం నవంబర్ 25 మొదలుకుని జనవరి 09 వరకు జరిగే అన్నదాన కార్యక్రమ కోసం ముడి సరుకులు అంద జేసిన దాతలు వేముగంటి భూమేశ్వర్ 41రోజులకు గాను స్వాములకు పప్పు లను అందించి దాతగా నిలిచి రూ.25 వేలను అందజేయగా, నాంపల్లి కృష్ణయ్య నూనెల కొరకు రూ.21వేలు, ధర్మపురి వేణుగోపాల్ కూరగాయల కోసం రూ.25వేలు, మంత్రి అంజయ్య గురుస్వామి పెరుగు కోసం రూ.15వేలు, వేములకుర్తి విద్యుత్ లైన్ మెన్ కొలిపాక రాజు త్రాగునీరు నిమిత్తం రూ.5116లు, కొమొరెడ్డి తిరుపతి, కొమొరెడ్డి చిన్నతిరుపతి, మాడిశెట్టి కిషన్ ఇస్త్రార్ల కోసం రూ.11వేలు అందజేయగా బుధవారం ఆల యంలో దాతలకు శాలువలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు మంత్రి అంజయ్య, గంగుల వివేక్, దొమ్మటి ప్రవీన్, అంకతి భరత్‌కుమార్, చింతల నారాయణ, బాశెటి రమేష్, ధర్మపురి వేణుగోపాల్, కాలిపాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నర్మాలలో భారత్ వికసిత్ సంకల్ప యాత్ర

**-కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రదర్శన**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో బుధవారం భారత్ వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. కేంద్ర పభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పథకాల అమలు వీడియో ద్వారా ప్రదర్శించారు. కేంద్ర పభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీఓ రాజశేఖర్, గ్రామ సర్పంచ్ ఎడబోయిన రాజు, పంచాయతీ కార్యదర్శి రుతు, ఎంపీటీసీ బాలమణి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ పద్మజ, రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు కొక్కు దేవేందర్‌యాదవ్, గంట అశోక్, ప్రసాద్‌రెడ్డి, రాజుగౌడ్, రమేష్, విగ్నేష్, మల్లేష్, ఎల్లం,



నాగరాజు, స్వామిలతో పాటు వివిధ శాఖల అధికారులు భారత్ వికసిత్ సంకల్ప నిర్వాహకులు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి కెటీఆర్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలంలో పలువురి కుటుంబాలను మాజీ మంత్రి సిరిసిల్ల ఎమ్మెల్యే కెటీఆర్ బుధవారం పరామర్శించారు. మండల పరిధిలోని శ్రీగాధ గ్రామానికి చెందిన మాణిక్యారావు, మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు పెద్దవేణి వెంకటి, పాపగారి లక్ష్మినారాయణ, నారారవు దేవేందర్, శ్రీధర్‌పంతులు, వజీరొద్దిన్ కుటుంబాలను పరామర్శించారు. మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యుల నుండి అడిగి తెలుసుకొని వారిని ఓదార్చారు. ఆయన వెంట నాస్కాబ్ ఛైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు తోట ఆగయ్య, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వేంపల్లి గ్రామశాఖ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నూనె కిషోర్

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండలంలోని వెంపల్లి గ్రామ శాఖ కా ంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా నూనె కిషోర్‌ను బుధవారం మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డిలు నియమించారు. మండలాధ్యక్షుడు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కొత్తగా గ్రామశాఖ అధ్యక్షులను, మండల కమిటి సభ్యులను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల ఫిషర్మెన్ అధ్యక్షుడు రొద్ద రాజు, అన్వేష్, గణేష్, మహేష్, నానం మహేష్, సాయిలు, రంజిత్, వంశీ, దాసు, భారతపు గణేష్, వివేక్, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా

**-ఆర్యవైశ్య మహాసభ సంఘ అధ్యక్షుడు చౌడరపు శ్రీనివాస్**

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ సంఘం అధ్యక్షుడిగా చౌడరపు శ్రీనివాస్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా రాష్ట్ర మహాసభ కార్యదర్శి మైలారపు లింబాద్రి మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు మైలారపు రాంబాబుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. కార్యదర్శిగా సంఘం శ్రీనివాస్, గుప్త కోశాధికారిగా మేడి శివకుమార్ గుప్తాలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంప శ్రీనివాస్, పి.లక్ష్మిపతి, మంత్రి అంజయ్య, మాజీ అధ్యక్షుడు శివ శ్రీనివాస్, శివరామకిషన్, రాగల వెంకటేశ్వర్, పాపయ్య, కట్కం శంకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ 138వ అవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ 138వ అవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనం గా నిర్వహిం చాలని పట్టణాధ్యక్షుడు జెట్టి లింగం, బ్లాక్ కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కా ంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీ స్కీములను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావులు మున్సిపాలిటీలలోని గ్రామాల్లో పర్యటిస్తారాని తెలిపారు. కా ంగ్రెస్ నాయకులు , కౌన్సిలర్ యామ రాజయ్య, మండలాధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, పూదరి నర్సాగౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు జెట్టి లింగం, అందె మారుతి, పొట్ట ప్రేమ్, షేక్ మహ్మద్, దొనాజి వెంకటేష్, రమణ, అబ్దుల్ షకీల్, రాజశేఖర్, శివ, సురేష్, పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాతా కన్యక పరమేశ్వరి ఆలయంలో అయ్యప్ప పడిపూజ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి పడిపూజ గురుస్వామి వినోద్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరగగా అయ్యప్ప స్వాములు అయ్యప్ప శరణుఘోషతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి అయ్యప్ప భజనలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి పడిపూజను అలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చౌడరపు శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు శివ శ్రీనివాస్, మేడి శివ, రాగల వెంకటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేటలో ఉచిత రక్త నమూనా

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ఉయ్యాల సుకుమార్ స్మారకార్థం ఉయ్యాల సుకుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట గ్రామంలో ఉచిత రక్త నమూనా బుధవారం చేపట్టారు. అలాగే వాహన చోదకులకు ఉచిత హెల్మెట్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు గొడిసెల సృజన్, సభ్యులు బొల్లం రాజు, బొల్లం రఘు, చింతల శేఖర్, సోమిడి శేఖర్, రక్త నమూనా సేకరణలు కర్తలు తిపిరి అశోక్, సుద్దాల రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిపి, వైస్ ఎంపిపిలపై అవిశ్వాసం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

ఇబ్రహీంపట న్నం మండల ఎంపిపి జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపిపి నోముల లక్ష్మారెడ్డిలపై మండలంలోని ఎంపిటిసి సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఎంపిపి, వైస్ ఎంపిపి అవలంబిస్తున్న నిరంకుశ ధోరణిని దించేందుకు ఇబ్రహీంపట్నం మండలంలోని వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులందరూ ఏకమై ఈ నిర్ణయం తీసుకుని బుధవారం మెట్‌పల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఇంచార్జి అధికారికి మండల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని 9మంది ఎంపిటిసి సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఎంపిటిసి సభ్యులు అధికార పార్టీకి అండగా నిలవబోతున్నట్లు విశ్వసనీయ సమాచారం.



# ఆరు గ్యారంటీల అమలు పకడ్బందీగా నిర్వహిస్తాం

**- ఎమ్మెల్యే విజ్జన్న**
**-నూతన జీపి భవనానికి శంకుస్థాపన, సిసి రోడ్లు ప్రారంభోత్సవం**

ఓదెల, ప్రభాత వార్త:







ఆరు గ్యారంటీల అమలు పకడ్బందీగా నిర్వహిస్తాం అని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు తెలిపారు. ఓదెల మండలం పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ రమణరావుకు గ్రామ సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్, గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు శాలువాలతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ఎన్ఆర్జీఎస్ నిధులతో 20 లక్షల రూపాయ లతో గ్రామపంచాయతీ నూతన భవన శంఖు స్థాపన, అలాగే ఎస్డి ఎఫ్ నిధులతో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... నేను ఎమ్మెల్యేగా గెలిచినంక మొట్టమొ దటిసారిగా పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామానికి వచ్చిన సందర్భంగా గ్రామ సర్పంచ్, ప్రజలు, పాలకవర్గం నాయకులు ఘనంగా స్వాగతం పలికిన వారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తుందని, అలాగే పిట్టల ఎల్లయ్యపల్లి గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపించ డానికి నా వంతు కృషి ఉంటుందని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తాం అని, మాట ఇవ్వడం జరిగిందని, ఆ మాట ప్రకారం 6 గ్యారంటీలను తూచా తప్పకుండా సిఎం రేవంత్ రెడ్డి అలాగే జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అమలు చేస్తామని అన్నారు. గ్రామ సభల ద్వారా అర్హులైన నిరుపేదలకు ఈ 6 గ్యారంటీలు అందించడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ సర్పంచ్ పిట్టల సరిత రవి కుమార్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్, గోపరపల్లి ఎంపిటిసి గోపు లావణ్య నారాయణ రెడ్డి, సర్పంచ్ అంకం రమేష్, ఆళ్ళ సుమన్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్ గౌడ్, చింతం కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకట్ల కొండయ్య, జైపాల్ రెడ్డి, అంబాల కొమురయ్య, చొప్పరి రాజయ్య, గోశిక రాజేశం, బైరి రవి, ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్, పిట్టల సాగర్, కందుల అశోక్, కంకణాల భాస్కర్ రెడ్డి, రౌతు మనోజ్, గోపతి సదానందం, గడిగొప్పుల సంతోష్, నాగపురి రవి, క్యాతం వెంకన్న, రెడ్డి రజనీకాంత్, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, ఉడిగే సదయ్య, జాగిరి కిషోర్, యాదగిరి సమ్మయ్య, నోముల మాధవ రెడ్డి, దొడ్డ బాపు రావు, తాళ్లపల్లి శ్రీనివాస్, కర్రె లక్ష్మణ్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

రాజన్న **సిరిసిల్ల వార్త**

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా సూర దేవరాజు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



రాజన్నసిరిసిల్ల జిల్లా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడిగా సూర దేవరాజును నియమిస్తున్నట్లు వేముల వెంకటేశం ప్రకటనలో తెలిపారు. బుధవారం జాతీయ అధ్యక్షుడు సూర దేవరాజు నియమకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర దేవరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షుడిగా నియమకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి కృషికి పాటుపడుతనాని అన్నారు. ఈ కార్యక్రమంలో దుండగుల తిరుపతి, జిల్లా నాయకులు ఎల్లయ్య, సల్లంగుల బాలకృష్ణ, రాములు, రజినికాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అర్హులకి అందించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల మున్సిపల్ పరిదిలోని అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్లను అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట సిపిఎం అధ్వర్యంలో లబ్దిదారులతో ధర్న నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎంపిక దారులను డ్రాలో ఎంపిక చేయడం జరిగింది వారితో పాటు అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లను అందించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఎల్లరెడ్డి, కోడం రమణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనపై అధికారులకు అవగాహన

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె. యాకన్న తో పాటు ప్రజా ప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ.... డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు గ్రామాలలో తెలిపిన షెడ్యూల్ ప్రకారంగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఏర్పాటు చేసిన కౌంటర్లలో అప్లికేషన్ ఇవ్వాలని, ఒకే అప్లికేషన్ ఫారంలో ఆరు గ్యారంటీలకు సంబంధించిన పథకాలు ఉన్నాయని, ఎవరు లబ్ధిపొందాలనుకుంటే వారు టిక్కు పెట్టాలని, షెడ్యూల్ తేదిల ప్రకారంగా గ్రామాలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో అప్లికేషన్ అందజేయాలని అన్నారు. అలాగే ఈ అప్లికేషన్ ప్రక్రియను ప్రతిరోజు పకడ్బందీగా నిర్వహించాలని వారు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కునారపు రేణుక దేవి, జడ్పిటిసి గంట రాములు యాదవ్, తహశీల్దార్ కె. యాకన్న, ఎంపిడివో జి. సత్తయ్య, ఎంఈవో అరవపల్లి రాజయ్య, సూపరింటెండెంట్ శ్రీధర్, ఎంపివో వాజీద్, ఏఈ సమ్మిరెడ్డి, విద్యుత్ ఏఈలు మోహన్ నాయక్, రాయమల్లు, మిషన్ భగీరథ ఏఈ స్రవంతి, ఏఈవో సంధ్య, వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల స్పెషల్ అధికారులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 30న వెంకట్రావ్‌పల్లిలో ప్రజా పాలన గ్రామ సభ

మైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలో భాగంగా రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లి గ్రామంలో ఈ నెల 30న ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గ్రామ సభ నిర్వహించడం జరుగునుంది. ప్రజలు తమ దరఖాస్తు ముందే నింపి గ్రామ సభలో అధికారులకు ఇవ్వాలని కోరారు. దరఖాస్తు వెంట కుటుంబ యాజమాని ఆధార్, రేషన్ కార్డు జత పరచాలని తెలిపారు.

## ఇద్దరి అంధులకు వెలుగును ప్రసాదించిన ఇందుర్తి రాజేశం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన ఇందుర్తి రాజేశం బుధవారం మరణించగా వారి కుటుంబ సభ్యులకు డాక్టర్ భీష్మాచారి నేత్రదానం గురించి అవగాహన కల్పించడంతో యల్వి ప్రసాద్ టెక్నీషియన్ గాజుల సతీష్ సహకారంతో నేత్రసేకరణ చేసి హైదరాబాద్ పంపించడం జరిగిందని తెలిపారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారుడు అనిల్ సహకరించిన రాజేశం, వెంకటేష్, కుమారస్వామి, చింతం పైడి లకు సదాశయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, పృథ్వీరాజ్, ఓదెల సభ్యులు కె. వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు, డాక్టర్ వెంకటేశం, సంతోష్, క్యాతం మల్లేశం, సారంగం, లయన్స్ క్లబ్ అధ్యక్షులు తానిపర్తి విజయ లక్ష్మి, బంక కళావళి, కోశాధికారి మనీషా అగర్వాల్, త్రివేదికి అభినందనలు, ధన్యావాదాలు తెలిపారు.

## ఆరు గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు హమీద్**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు తలపెట్టిన ఆరు గ్యారంటీలపై నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ పిలుపు నిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేస్తుందన్నారు. ప్రతీ గ్రామంలోని పంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన అధికారులు ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తులు గురువారం నుండి తీసుకోనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఆరు గ్యారంటీ పథకాలపై ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించి వారి నుండి దరఖాస్తులు అధికారులకు సమర్పించే విధంగా సహకరించాలని కోరారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, తొమ్మిది ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు ఎప్పుడు అమలు చేస్తారని మాట్లాడడం విచారకరమన్నారు. గత ప్రభుత్వ హాయంలో ఒక్కొక్క పథకానికి ఒక్కొక్క దరఖాస్తు చేసుకోవల్సిండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఏలాంటి భారం కల్గకుండా ఆరు గ్యారంటీలను ఒకే దరఖాస్తులో దరఖాస్తు చేసుకునే వీలు కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరియు మంత్రులు కృతనిచ్చయంతో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బిసి, ఎస్సీ, యూత్, మైనార్టీ, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గుర్రం రాజుగౌడ్, పంతం సురేష్, గంగి స్వామి, తాజొద్దిన్, దమ్మ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎర్ర నర్సయ్య, ఏడబోయిన ప్రభాకర్, జంగం రాజు, రాజబోయిన లచ్చయ్య, అక్బర్ హుస్సేన్, మేడ భాస్కర్, గణేష్‌గౌడ్, మహ్మద్ అజం, బలరాంరెడ్డి, మోహన్‌నాయక్‌లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్‌లో కేటీఆర్ పర్యటన

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** ముస్తాబాద్ మండలంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల శాసన సభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభ కార్యాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా పలువురిని పరామర్శించారు. ముస్తాబాద్ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ నారికేరి గురుస్వామి బీటీ జితేందర్ రావు నిర్వహిస్తున్న సహస్ర ఘటాభిషేక సమితి మహా మండల పడి పూజ మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త శాంతి స్వరూపులు శ్రీశ్రీశ్రీ గురుస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని కెటిఆర్‌కు అందించారు. అనంతరం ఎంపిపి జనగామ సర్వేలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో కెటిఆర్ పాల్గొన్నారు. అనంతరం ముస్తాబాద్ దత్త సాయి గార్డెన్స్‌లో పట్టణ యూత్ నాయకుడు గుణ శేఖర్ సోదరి వివాహానికి కెటిఆర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, అక్కడి నుంచి పోతుగల్‌లో బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ నాని గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. అ తదుపరి అదే గ్రామానికి చెందిన జంగ శ్రీనివాస్ అనే యువకుడు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు కరెంట్ షాక్‌తో మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బాధిత కుటుంబానికి రెండు లక్షల చెక్కును అందించి, అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తదుపరి బదనకల్ సర్పంచ్



భర్త నారా గౌడ్ గత కొన్ని నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, సర్పంచ్ వెంకటేశ్వర్లుతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట ఎంపిపి జనగామ శరత్ రావు, జడ్పీటిసి గుండం నర్సయ్య, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్ రావు, మాజీ సెస్ డైరెక్టర్లు ఏనుగు విజయ రామారావు, కొమ్ము బాలయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల కన్వీనర్ కలకొండ కిషన్ రావు, సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపు రావు, సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు, వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నేతలు, నాయకులు తదితరులున్నారు.

# కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి దిశలో ముందుంచడమే నా లక్ష్యం

**- ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్**




**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గంను అభివృద్ధి దిశలో ముందుంచడమే తన లక్ష్యమని కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. బుధవారం మెట్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రానవేని సుజాత సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి నూతనంగా ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత మొదటిసారిగా వచ్చిన డా.కల్వకుంట్ల సంజయ్‌ని కౌన్సిల్ సభులు, మున్సిపల్ సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కౌన్సిల్ సమావేశంలో ఇరవై ఒక్క అంశాలు ఏకగ్రీవంగా కౌన్సిల్ ఆమోదం తెలిపారు. మున్సిపల్‌లోని అధికారులు ఏజెండి అంశాలను చదివి వినిపించగా పలువురు కౌన్సిలర్లు తమ వార్డులలోని పారిశుద్ధ్యం, భగీరథ లీకేజీలు, నీటి సరఫరా వంటి తదితర సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్ళారు. పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులు ఎన్నికల కోడ్‌తో నిలిపివేసిన వాటిని త్వరగా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రణాళిక బద్ధం పనులు చేపట్టాలని సూచించారు. మిషన్‌భగీరథ, విద్యుత్, అంతర్గత రోడ్లు, పారిశుధ్యం తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ స్కీంలు అర్హులైన లబ్ధిదారులు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 28 నుండి జనవరి 6వ తేది వరకు జరిగే ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని దరఖాస్తులు చేసుకునేలా కౌన్సిలర్లు, అధికారులు ప్రచారం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జగదీశ్వర్‌గౌడ్, డిఈ రాజ్‌కుమార్, కౌన్సిలర్లు, కో ఆప్షన్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

**- ఓటు హక్కును వినియోగించుకున్న 37,451 మంది ఓటర్లు**

**- నేనంటే నేనని చివర వరకు ఆసక్తికరమైన పోటీ**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థ విస్తరించి ఉన్న పదకొండు డివిజన్లలో బుధవారం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. సింగరేణిలో ఆసక్తికరంగా జరిగిన ఈ ఎన్నికల్లో ఏఐటియుసి, ఐఎన్‌టియుసిల మధ్య చివరి వరకు నేనంటే నేనే అనే విధంగా టఫ్ ఫైట్ జరిగింది. ఉదయం 7.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జరిగిన ఈ ఎన్నికల్లో 39,805 ఉద్యోగ ఓటర్లుండగా, 95శాతంతో 37,451 మంది ఉద్యోగ ఓటర్లు తమ ఓటును వినియోగించుకున్నారు. సింగరేణి ఆర్జీ 1 డివిజన్‌లో 5,384 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 5,044 ఓట్లు పోలై 93.70శాతం నమోదయ్యింది. ఆర్జీ 2 డివిజన్‌లో 3,556 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 3369 ఓట్లు పోలై 94.74శాతం నమోదయ్యింది. ఆర్జీ 3 డివిజన్‌లో 3,884మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 3,612 ఓట్లు పోలై 93శాతం నమోదయ్యింది. భూపాలపల్లి డివిజన్‌లో 5,442మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 5123 ఓట్లు పోలై 94.13శాతం నమోదయ్యింది. బెల్లంపల్లి డివిజన్‌లో 996 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 959 ఓట్లు పోలై 96.30శాతం నమోదయ్యింది. మందమర్రి డివిజన్‌లో 4,835 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 4,515 ఓట్లు పోలై 93.40శాతం నమోదయ్యింది. శ్రీరాంపూర్ డివిజన్‌లో 9,127 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 8,491 ఓట్లు పోలై 93 శాతం నమోదయ్యింది. కొత్తగూడెం డివిజన్‌లో 2,326 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 2207 ఓట్లు పోలై 94.88శాతం నమోదయ్యింది. ఎల్లందు డివిజన్‌లో 614 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 604 ఓట్లు పోలై 98.37శాతం నమోదయ్యింది. మణుగూర్ డివిజన్‌లో 2,450 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 2,378 ఓట్లు పోలై 97.06శాతం నమోదయ్యింది. కార్పొరేట్ ఏరియా డివిజన్‌లో 1,191 మంది ఉద్యోగ ఓటర్లు ఉండగా, 1,149 ఓట్లు పోలై 96.47శాతం నమోదయ్యింది. మొత్తం 11 డివిజన్లలో 39,805 ఓట్లకు గాను 37,451 ఓట్లు పోలై అవరేజ్‌గా 95శాతం ఓటింగ్ నమోదయ్యింది. కాగా సింగరేణి విస్తరించున్న ఆరు జిల్లాలోని 11 డివిజన్లలో 84 పోలింగ్ కేంద్రాలలో ఈ ఓటింగ్ జరిగింది. దీని కోసం 13 మంది కేంద్ర కార్మిక శాఖ అధికారులు పర్యవేక్షించినట్లు తెలుస్తోంది. సాయంత్రం 7గంటల తరువాత ఓట్ల లెక్కింపు ప్రారంభం అయ్యింది. మొత్తం కోల్‌బెల్ట్ ఏరియాలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని, తగిన బందోబస్తు పోలీసులు ఏర్పాటు చేయగా, ఎన్నికల నిర్వహణ కోసం ఉపాధ్యాయులను కలెక్టర్ సూచనల మేరకు రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేశారు.





# నేటి నుండి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**- అర్హులైన వారందరూ ఆరుగ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకొండి**

**- మున్సిపల్ కమీషనర్ మల్లికార్జునస్వామి**



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని అమలు చేయబోతున్న అభయ హస్తం ఆరుగ్యారెంటీ పథకాలకు సంబంధించిన ధరఖాస్తులు నేటి నుండి మంథని మున్సిపల్ పరిధిలో స్వీకరించనున్నట్లు మంథని మున్సిపల్ కమీషనర్ గుట్టల మల్లికార్జునస్వామి తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో భాగంగా మహాలక్ష్మి పథకం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకానికి ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 28 నుండి జనవరి 6వ తేదీ వరకు మున్సిపల్‌పరిధిలోని వివిధ వార్డుల వారిగా స్వీకరించ బడుతాయన్నారు. అన్ని వార్డుల్లో ప్రజాపాలన వార్డు సభలు నిర్వహించ బడుతాయన్నారు. ఈ ప్రజాపాలన సభల్లో ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల అధికారులు ఉంటారన్నారు. వార్డు సభల కన్నా ముందు మహిళా సంఘాలు ఆర్పీల ద్వారా ఉచితంగా ధరఖాస్తులు అందించ బడుతాయన్నారు. ధరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ రేషన్ కార్డు జిరాక్సు కాపీలు ఒక ఫోటో జతపర్చాలన్నారు. మంథని మున్సిపల్ పరిధిలోని 13వార్డుల్లో ప్రజాపాలన ఏర్పాటు చేసే ప్రాంతాలు ఈవిధంగా ఉన్నాయి. డిసెంబర్ 28న 1వ వార్డు చైతన్యపురి కాలనిలో, 8వ వార్డు పోచమ్మవాడ గణపతి మండపం వద్ద, డిసెంబర్ 29న 2వ వార్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాలేజ్ గ్రౌండ్, 9వ వార్డు బాలికల హైస్కూల్‌లో, డిసెంబర్ 30న 3వ వార్డు మున్సిపల్‌కార్యాలయం, 10వ వార్డు బాలికల జూనియర్ కళాశాల, జనవరి 2న 4వ వార్డు గంగాపురి ప్రాథమిక పాఠశాలలో, 11వ వార్డు మున్సిపల్ కార్యాలయంలో, జనవరి 3న 5వ వార్డు ప్రాథమిక పాఠశాల కూచ్‌రాజ్‌పల్లి, 12వ వార్డు మున్సిపల్ కార్యాలయంలో జనవరి 4న 6వ వార్డు బోయినిపేట ప్రాథమిక పాఠశాలలో, 13వ వార్డు పెంజరుకట్ట గణపతిమండపం వద్ద, జనవరి 5న 7 వార్డు కన్యకాపరమేశ్వరి ఫంక్షన్‌హాల్‌లో అధికారులు ప్రజాపాలన ధరఖాస్తులు స్వీకరిస్తారని దీనిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కమీషనర్ కోరారు.

# పంపరి శంకర్‌కు వాజ్‌పేయి స్ఫూర్తి పురస్కారం అవార్డు



**వేములవాడ, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి 99వ జయంతిని పురస్కరించుకొని నాంపల్లి తెలుగు యూనివర్శిటీలో పలువురికి అవార్డులను అందజేశారు. వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పంపరి శంకర్‌కు స్ఫూర్తి పురస్కారం అవార్డును శిఖరం ఆర్ట్స్ ప్రోగ్రాం నిర్వహకులు అందజేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ వాజ్‌పేయి అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. మూవీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి చేతుల మీదుగా అవార్డును తీసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిఖరం ఆర్గనైజేషన్ నిర్వహకులు తదితరులున్నారు.

# నేటి నుండి జనవరి 6వ తేది వరకు ప్రజాపాలన కార్యక్రమం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు భరోసా కల్పిస్తూ అభయహస్తం 6గ్యారెంటీల అమలుకై నేటి నుండి జనవరి 6వ తేది వరకు దరఖాస్తుల స్వీకరణ జరిగుతుందని ఎంపీడీఓ నీరజ తెలిపారు. మండలంలోని గ్రామల్లో ప్రజాపాలన వివరాలు 28న,జోగిన్‌పల్లి రెడ్డిస్ కమ్యూనిటీ హాల్‌లో సర్పరాజ్‌పల్లె గ్రామ పంచాయతిలో 29న కల్లూర్,తిమ్మయ్యపల్లె గ్రామ పంచాయతీలలో 30న మాదాపూర్ గ్రామ పంచాయతిలో మోహన్‌రావుపేట శ్రీరామ పంక్షన్ హాల్‌లో జనవరి 2న అయిలాపూర్ ముదిరాజ్ పంక్షన్ హాల్‌లో, 3న చిన్నమెట్‌పల్లి గ్రామ పంచాయతిలో, 4న ధర్మారం గ్రామ పంచాయతిలో ,నాగులపేట నాగులమ్మ పంక్షన్ హాల్‌లో, 5న గుమ్లాపూర్ గ్రామ పంచాయతిలో, సంగెం సంఘమేశ్వర సంఘ భవనం,6న పైడిమడుగు కేదారేశ్వర సంఘంలో ప్రజాపాలన వేదికలు చేపట్టమన్నారు. మహాలక్ష్మి,రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్ళు,చేయూత వంటి పథకాలకు దరఖాస్తూ చేసుకోనే వారు ఆధార్ కార్డ, తెల్ల రేషన్ కార్డులతో జతచేయాలన్నారు. . ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# దివ్యాంగులకు అండగా కేంద్ర ప్రభుత్వం

- ప్రతి ఒక్కరికి సహాయ ఉపకరణాల అందేలా చూస్తాం
- కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్





**కరీంనగర్, ప్రభాతవార్త:** దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం కరీంనగర్ బీ.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామాజిక న్యాయం సాధికారత కేంద్ర మంత్రిత్వ శాఖ, అలీమ్ కో సహకారంతో దివ్యాంగులకు ఉచిత సహాయం ఉపకరణాలను పంపిణీ కార్యక్రమంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో హుజురాబాద్, కరీంనగర్ డివిజన్‌లలో నిర్వహించిన ఎంపిక శిబిరాలలో దివ్యాంగుల వివరాలు సేకరించి వారందరికీ ప్రస్తుతం ఉచిత సహాయ ఉపకరణాలు పంపిణీ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం సుమారు 731 మంది దివ్యాంగులు సహాయ ఉపకరణాలకు ఎంపికయ్యారని, ఈ ఉపకరణాల విలువ 68 లక్షల 28 వేలుగా ఉందని తెలిపారు. వీరందరికీ గతంలోనే సహాయ ఉపకరణాలు పంపిణీ చేయాల్సి ఉండగా కొన్ని కారణాల వల్ల వాయిదా పడిందని అన్నారు. ప్రస్తుతం ఉన్న జాబితాలో పేరు రానివారికి, కొత్తగా దరఖాస్తు చేసే వారి కోసం మళ్లీ అవకాశం ఇస్తామని అన్నారు. ప్రతి దివ్యాంగుడికి సహాయపడే ప్రతి సహాయ ఉపకరణాన్ని అందజేస్తామని తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మిషన్ శక్తి, మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్, పోషణ్ అభియాన్ వంటి అనేక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా తల్లి తండ్రి లేని పిల్లలకు ఆర్థిక సాయం కల్పిస్తుందని, మహిళలకు భరోసాతో పాటు పోలీసు, న్యాయ సహాయం కూడా అందజేస్తున్నదని తెలిపారు. ప్రతి పిల్లవాడు పనిలో కాకుండా పాఠశాలలోనే ఉండాలన్న ధ్యేయంతో ముందుకు వెళుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు చిన్నారులకు పోషకాహారం అందించడంలోనూ కేంద్ర ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, సిడిపిఓ భాగ్యలక్ష్మి, ఏసీడీపీఓలు సౌందర్య, అరవింద, సూపరింటెండెంట్ శ్రీనివాస్, అలింకో సిబ్బంది రవిశంకర్, అంకిత్ రాయ్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## ప్రజా పాలన సన్నాహ సమావేశానికి జెడ్పి చైర్మన్లను పిలవకపోవడంపై అసంతృప్తి

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజాపాలన అభయహస్తం సన్నాక సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు జిల్లాల సంబంధించిన జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లను ఆహ్వానించకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. గురువారం నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రజాపాలన, అభయహస్తం పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ప్రజా పాలన విజయవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమడ ఉత్తమ్ కుమార్‌రెడ్డిని ఇంచార్జీగా నియమించింది. ఉత్తం కుమార్‌రెడ్డి బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రమంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కలెక్టర్లు ఎస్పీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ క్యాబినెట్ ర్యాంక్‌లో ఉన్న జిల్లా పరిషత్ చైర్పర్సన్లను ఆహ్వానించకపోవడం చర్చ నియాంశంగా మారింది. జిల్లా పరిధిలోని జగిత్యాల కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాలకు టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ నలుగురికి ఆహ్వానం అందకపోవడంపై వారు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ ప్రజాస్వామ్యం ప్రజల భాగస్వామ్యం తదితర అంశాలపై నిరంతరం మాట్లాడుతున్న, ఆచరణలో మాత్రం ఆ విలువలను పాటించడం లేదని జిల్లా పరిషత్ చైర్పర్సన్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో స్థానిక సంస్థల్లో కీలకమైన స్థానంలో ఉన్న ప్రజాప్రతినిధులైన జెడ్పి చైర్మన్‌లను ప్రజాపాలన లాంటి ప్రజా సంబంధిత కార్యక్రమాల అమలు సన్నాక సమావేశానికి ఆహ్వానించకపోవడం ప్రభుత్వ ధ్వంద్వ నీటికి నిదర్శనమని వారు ఆరోపిస్తున్నారు.



# నేటి నుండి గ్రామాలలో ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ

- 28 నుండి జనవరి 4వరకు గ్రామాల వారిగా ప్రత్యేక కౌంటర్లు
- ప్రజా పాలన ధరఖాస్తు అందజేతపై అయోమయం, అనుమానాలెన్నో



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలైన ఆరు గ్యారంటీల అమలుకై శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా గురువారం రోజున లాంచనంగా ప్రారంభం కావల్సిన ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులతో బుధవారం రోజున ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ఆవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఈ నెల 28 నుండి జనవరి 4వ తేదీ వరకు మండలంలోని 17గ్రామాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ప్రారంభంలో భాగంగా మొదటి రోజైన గురువారం చిగురుమామిడి, బొమ్మనపల్లి గ్రామాల్లో ప్రారంభం అవుతుందని అన్నారు. జడ్పీటీసీ గీకురు రవీందర్ మాట్లాడుతూ ఆరు గ్యారంటీలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకం కింద లబ్ధిపొందుటకు అవసరమైన పత్రాలతో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపిడీఓ నర్సయ్య మాంట్లాడుతూ 29వ తేదీ గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి, గునుకులపల్లి, 30న కొండాపూర్, లంబాడిపల్లి, ముదిమాణిక్యం, ముల్కనూర్, జనవరి 2వ తేదీ నవాబుపేట, ఒగులాపూర్, పీచుపల్లి, 3న రామంచ, రేకొండ, సీతారాంపూర్, 4న సుందరగిరి, ఉల్లంపల్లి గ్రామాల్లో ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రావన్‌కుమార్, సూపరిండెంట్ ఎండీ ఖాజా మొయినొద్దిన్ తదితరులు పాల్గొన్నారు. ప్రజా పాలన ధరఖాస్తులు ఇవ్వడంలో ఎన్నో అనుమానాలు ఉన్నాయని మండల ప్రజలు అంటున్నారు. ఒకే ఇంట్లో వ్యవసాయ భూమి ఇద్దరు లేదా ముగ్గురి పేరుమీద ఉంటే ఒకే ధరఖాస్తు ఎలా ఇవ్వాలని, ఇంట్లోని ఇద్దరు లేదా ముగ్గురు మహిళలు ఉంటే అందరి పేరు మీద మహాలక్ష్మి ఎలా ధరఖాస్తు చేసుకోవాలని, అసలే రేషన్ కార్డు లేని వారిని పేద వారిగా ఎలా గుర్తిస్తారనే పలు సందేహాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ అనుమాలన్నింటిని నివృత్తి చేసే వారు లేక లబ్దిదారులు అయోమయానికి గురి అవుతున్నారు.

# కరీంనగర్ వార్త

## మిడ్ మానేర్ కాలువ సాగు నీటి విడుదలపై రైతుల ఎదిరిచూపు

- కాలువ మొత్తంగా చుక్క నీరు లేక ఎండిపోయి వెక్కిరిస్తున్న దృశ్యం



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో వ్యవసాయ సాగునీటికై మిడ్ మానేర్ కాలువ నీటిపై ఆధారపడిన రైతులు గత కొన్ని రోజుల నుండి నీటి విడుదల కోసం ఎదిరి చూస్తున్నారు. సీజన్ ప్రారంభం అయిన ఇప్పటి వరకు కూడా నీటి విడుదల జాప్యం అవుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి మిడ్ మానేర్ కాలువ ద్వారా వందలాది ఎకరాలు సాగులోకి రావడం, ఆ నీటిపైన్నే రైతులు ఆధారపడటం జరుగుతుంది. కానీ ఇప్పటి వరకు కూడా ఈ సీజన్‌లో నీటి విడుదల జాప్యం వెనుక కారణాలు మాత్రం తెలిసి రావడం లేదని, మరో కొన్ని రోజులు సాగునీరు పంటలకు అందకపోతే పంటలు ఎండిపోవడమో లేదా ఆశించిన దిగుబడి రాకపోవడమో జరుగుతుందని మిడ్ మానేర్ కాలువ సమీప ప్రాంత రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు, ప్రజా ప్రతి నిధులు మిడ్ మానేర్ కాలువ నీటి విడుదలపై స్పందించి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు. ప్రస్తుతం కాలువ మొత్తంగా చుక్క నీరు లేక ఎండిపోయి వెక్కిరిస్తున్న దృశ్యం ప్రతి ఒక్కరిని ఆలోచింపజేస్తుంది.

## నేటి నుండి మానకొండూర్‌లో ప్రజా పాలన



**మానకొండూర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన ప్రజాపాలన కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 28నుండి జనవరి 6వరకు గ్రామాలలో కార్యక్రమం కొనసాగనున్నట్లు ఎంపీడీవో రాజేశ్వర్‌రావు బుధవారం తెలిపారు. డిసెంబర్ 28న మానకొండూర్, అన్నారం29, గంగిపల్లి, కొండపల్కల, 30న చెంజర్ల, దేవంపల్లి, ఈదులగట్టపల్లి, గట్టుదుద్దనపల్లి, జనవరి2న, జగ్గయ్యపల్లి, కెల్లెడు, ఖాదర్‌గూడెం, లలితాపూర్, జనవరి 3న, లక్ష్మీపూర్, లింగాపూర్, మద్దికుంట, ముంజంపల్లి, జనవరి 4న నిజాయితీగూడెం, పచ్చునూర్, పెద్దూరుపల్లి, జనవరి 5న పోచంపల్లి, రంగపేట, శంషాబాద్, శ్రీనివాస్‌నగర్, జనవరి 6న ఊటూర్, వన్నారం, వేగురుపల్లి, వెల్ది గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన నూతన పథకాల కోసం అర్హులైన పేద ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని మండల ప్రజలను ఎంపీడీవో కోరారు.

## జాన్సన్, కోరా విద్యార్థిని కుమారి అక్షరాకు గిన్నిస్ వరల్డ్ రికార్డ్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జాన్సన్ గ్లోబల్ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న కుమారి అక్షరాకు భారత్ ఆర్ట్ అండ్ అకాడమీ హైదరాబాద్ వారు నిర్వహించినటువంటి కూచిపూడి క్లాసికల్ డాన్స్‌లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు అవార్డును భారత అకాడమీ వారు అక్షరకు బహుకరించడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాల డైరెక్టర్స్ అయినటువంటి మహిపాల్ రెడ్డి, వర ప్రసాద్, హరికృష్ణ స్వామి, రామిరెడ్డి, సంతోష్ రెడ్డి విద్యార్థిని ప్రశంసింపజేశారు. హరికృష్ణ మాట్లాడుతూ.. ఇలాంటి నైపుణ్యం గల విద్యార్థులను వెలికి తీయడమే మా పాఠశాల యొక్క ప్రత్యేకత అని తెలియజేశారు. తదుపరి విద్యార్థి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించడం జరిగింది.



# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి**

వీణవంక, ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం వీణవంక మండలం లోని గంగారం గ్రామంలో జరిగిన వికసిత్ సంకల్ప్ భారత్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తుందని, గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతోనని, ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, అర్హులైన వారందరూ కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగిం చుకోవాలని తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర పేరుతో ప్రచార రథాలు ఊరూరా తిరుగుతున్నాయన్నారు. ఈ యాత్ర సందర్భంగా వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘు, జిల్లా ఉపాధ్యక్షులు సంపత్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, అసెంబ్లీ కన్వీనర్ గౌతం రెడ్డి, మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, మల్లారెడ్డి, సదానందం, రమేష్, రవీందర్, సమ్మయ్య, కుమారస్వామి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులకు ఆహ్వానం..

**జమ్మికుంట ఎంపిడివో కల్పన**

జమ్మికుంట, ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలకు జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాలలో ఈనెల 28 నుండి వచ్చేనెల 6 వరకు ప్రకటించిన తేదిల షెడ్యూల్ ప్రకారం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని జమ్మికుంట మండల ఎంపిడివో కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక సాధికారత ద్వారా సామాజిక న్యాయం కోసం జిల్లా, మండల గ్రామస్థాయిలో ప్రజావాణి నిర్వహించేందుకు సిఎం కార్యాచరణ ప్రణాళికను, ప్రకటించారని ఆమె తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా పాలనను గ్రామస్థాయికి తీసుకెళ్ళి పేద, బడుగు, బలహీన వర్గాలకు సుపరిపాలన ఫలాలను పంచేందుకు వీలుగా 28 నుండి వచ్చే నెల 6 వరకు గ్రామ సభలు నిర్వహించి 5 పథకాల కొరకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఆమె పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం జమ్మికుంట మండల పరిధిలోని గ్రామపం చాయతీలలో ఈనెల 28న అంకుషాపూర్ బిజిగిరి షరీఫ్, గండ్రపల్లి, జగ్గయ్యపల్లి, నగురం, పాపయ్యపల్లి, పాపక్కపల్లి, వచ్చేనెల జనవరి 2న పెద్దంపల్లి, సైదాబాద్, శంభు నిపల్లి, శాయంపేట, 3న తనుగుల, వావిలాల, వెంకటే శ్వరపల్లి, విలాసాగర్ గ్రామా లలో గ్రామ సభలు నిర్వ హించి ప్రజల నుండి దర ఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. కావున ఈ సదవా కాశాన్ని ప్రజలందరూ విని యోగించుకోవాలని ఆమె కోరారు.

# బదిలీ అయినా, ప్రమోషన్ అయినా వెళ్ళక తప్పదు

**సర్పంచ్ అంకతి సాంబయ్య**

కమలాపూర్, ప్రభాత వార్త:



ఉపాధ్యాయులు బదిలీ అయినా, ప్రమోషన్ అయినా వేరే పాఠశాలలకు వెళ్ళక తప్పదని సర్పంచ్ అంకతి సాంబయ్య పేర్కొన్నారు. కమలాపూర్ మండలం గూడూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేసినటువంటి ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి బదిలీపై, స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన మూల రవీంద్రా రెడ్డి ప్రధానోపాధ్యాయులుగా ప్రమోషన్ పై బదిలీ అయి వెళ్ళిన సందర్భంగా పాఠశాలలో ప్రధానోపా ధ్యాయురాలు సత్యనా రాయణ ఆధ్వ ర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ప్రధానోపా ధ్యాయులు జయప్రకాష్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరులో ఐదు సంవత్సరాల నుండి ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి తోటి ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ తల్లిదండ్రుల సహకారంతో విద్యార్థుల సంఖ్యను గణనీయంగా పెంచడం జరిగింది. అదే విధంగా గ్రామంలోని ప్రముఖుల సహాయ సహకారాలను తీసుకుని పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులను చదువుతో పాటు ఆటలు, కల్చరల్ ఆక్టివిటిస్ వంటి అనేక కార్యక్రమాలు చేసి విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్ది పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చి పాఠశాల అభివృద్ధికి ప్రభావతి తోడ్పడినార్రు. వారు బదిలీపై గూడూరు నుండి ముల్కనూర్ గర్ల్స్ హై స్కూల్ కు వెళ్ళడం జరిగింది. అక్కడ కూడా పాఠశాల అభివృద్ధికి ఇదే విధంగా కష్టపడి పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభావతికి, జయప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సత్యనారాయణ, ఎంపిటిసి లక్ష్మి రవీందర్, పంచాయతీ సెక్రటరీ వినీల్ రెడ్డి, రిటైర్డ్ హెచ్ఎం పిల్లల జయప్రకాష్, ఉపాధ్యాయులు మాధవి లత, అనిల్, వాణీశ్రీ, నీత నాయుడు, స్వప్న, లలిత, జయ, మాధురి, భాస్కర్, మాజీ ఉప సర్పంచ్ కుమారస్వామి, మామిడిశెట్టి చంద్రశేఖర్, పిల్లల వెంకటేశ్వర్లు, మిడ్ డే మీల్స్, సిబ్బంది శ్రీలత, కావ్య, పాఠశాల సిబ్బంది సిద్ధార్థ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి పుస్తె మెట్టలు పంపిణీ

**పేద కుటుంభాలకు ఆర్థిక చేయూత అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్న మల్లారెడ్డి దంపతులు**

పెగడపల్లి – ప్రభాతవార్త :

పెగడపల్లి మండలం నర్సింహునిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు, సీనీయర్ నాయకులు సంధి రాజమణి మల్లారెడ్డి ఆదర్శ దంపతులు పేద కుటుంభాలకు ఆర్థిక చేయూత అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పెగడపల్లి మండలంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంతో మంది పేద యువతి వివాహాలకు పుస్తె మెట్టలు, ఆనారోగ్య పరిస్థితులలో ఉన్న పేదకుటుంభాలకు ఆర్థిక సహాయం అందించి అందరికి ఆదర్శంగా నిలుస్తు న్నారు. కరీంనగర్ జిల్లా రామడుగు మండలం గోపాల్ రావుపేట గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబమైన జ్యోతిలక్ష్మణ్ కూమార్తె స్వాతి వివాహానికి ఆర్థిక చేయూత అందించాలని గోపాల్ రావుపేట ఎంపిటీసీ సభ్యులు ఎడవెల్లి నరేంధర్ రెడ్డి, నర్సింహునిపేట మాజీ సర్పంచ్ అన్నారపు కనుకయ్య కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి దృష్టికి తీసుకరాగా స్పందించి బుధవారం ఆ కుటుంభానికి పుస్తె మెట్టలను సంధి రాజమణి మల్లారెడ్డి దంపతులు అందించి దాతృత్వం చాటుకున్నారు. పేద కుటుంభాలను ఆపదలో ఆదుకుంటున్న రాజమణి మల్లారెడ్డి దంపతులను పలువురు అభినం ధిస్తున్నారు.



# హుజూరాబాద్ వార్త



# దళిత బంధు నిధులు విడుదల చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు వినతి పత్రం

జమ్మికుంట, ప్రభాత వార్త:



రెండవ విడత దళిత బంధు నిధులు విడుదల చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని దళిత ఐక్యవేదిక నాయకులు జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ బి. శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. జమ్మికుంట పట్టణానికి చెందిన దళితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు బంధు పథకం కింద మొదటి విడత డబ్బులు వచ్చినట్లు తెలిపారు. రెండవ విడత కోసం అప్లికేషన్ పెట్టడం జరిగిందని, ఎన్నికల కోడ్ రావడంతో మా యొక్క దళిత బంధు తాత్కాలికంగా నిలిపివేయడం జరిగిందని, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కూడా మాకు రెండో విడత డబ్బులు రాలేదని వారు తెలిపారు. కానీ ఇప్పటి వరకు రెండో డబ్బులు రాలేదని వారు తెలిపారు. ప్రభుత్వం మారడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని వారు తెలిపారు. వెంటనే రెండో విడత దళిత బంధు నిధులు పూర్తిస్థాయిలో అందరికి వచ్చేలా చూడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు మంద రాజేష్, కోలుగూరి సురేష్, అంబాల హరీష్, కోలుగూరి నరేష్, గుల్లి సాయి కిరణ్, గుల్ఫి ప్రభాకర్, ఎర్ర సతీష్, కనకం రత్నాకర్, రామంచ శ్రీకాంత్, మంద వేణు, గంగారపు రఘు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో ఘనంగా మండల పూజ ముగింపు ఉత్సవాలు..

జమ్మికుంట, ప్రభాత వార్త:





జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయం 25వ మండల పూజ ముగింపు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నవంబర్ 16న మండల పూజలు ప్రారంభం అయ్యాయి. గత 40 రోజులుగా శ్రీ లక్ష్మి గణపతి హోమం నిర్వహించగా చివరి రోజు బలిహరణం, పూర్ణాహుతి చేశారు. కలశ పూజ నిర్వహించి స్వామివారికి నవవిధ అభిషేకాలు నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప దేవాలయం నిర్మించి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 25 సంవత్సరాలుగా అయ్యప్ప మాల వేసిన 14 మంది గురుస్వాముల ఆధ్వర్యంలో మహా దివ్య పడిపూజ నిర్వహించారు. ప్రధాన అర్చకులు గోపవర్తి శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు రాజేంద్ర ప్రసాద్, ప్రతాప రెడ్డి, జగదీశ్వర్, రాజేందర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో సింగరేణి ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఏరియాలోని ఆరు పోలింగ్ కేంద్రాలలో కార్మికులు ఓటు హక్కును వినియోగించు కునేందుకు బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఏరియాలోని ఆరు పోలింగ్ బూత్‌లలో 7 ఎల్ఈపి గని బూత్ వద్ద 66 ఓట్లకు గాను 60 ఓట్లతో 91శాతం, వకీలుపల్లి గనిలో 865 ఓట్లకు గాను 811 ఓట్లతో 94శాతం, కృషి భవన్‌లో 1081 ఓట్లకు గాను 1025 ఓట్లతో 95శాతం, ఓసిపి 3 పిఓ ఆఫీసులో 788 ఓట్లకు గాను 751 ఓట్లతో 95శాతం, ఓసిపి 3 సిహెచ్‌పిలో 298 ఓట్లకు గాను 288 ఓట్లతో 97శాతం, అమటిలో 458 ఓట్లకు గాను 431 ఓట్లతో 94శాతం మొత్తంగా 3,556 ఓట్లకు గాను 3369 ఓట్లతో




94.74శాతం ఓట్లు పోలయ్యాయి. రాత్రి 7గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభించి, రాత్రి 12గంటల లోపు ఫలితాలు వెల్లడించనున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

# యాజమానులు లేబర్ కార్మికులకు పిఎఫ్ తప్పనిసరిగా చేయించాలి

**- ప్రావిడెంట్ ఫండ్‌పై అవగాహన సదస్సు**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నిధి ఆప్కే నికాత్ పిఎఫ్ మీ ముందుకు కార్యక్రమం ద్వారా కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్‌పై అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలోని రైల్వే గూడ్స్ షెడ్ కార్యాలయంలో బుధవారం పెద్దపల్లి రైల్వే హమాలీ కో ఆపరేటీవ్ సొసైటీ సభ్యులకు ప్రావిడెంట్ ఫండ్ ఆవశ్యకత, కార్మికులకు భద్రత, భరోసా, పిఎఫ్ ఎన్రోల్మెంట్, ఈసిఆర్ పలు అంశాలపై కరీంనగర్ రీజనల్ పిఎఫ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఏనుగు మోహన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సంస్థలు, ప్రదేశాలలో పని చేసే కార్మికులు పిఎఫ్‌పై అవగాహన కలిగి ఉండాలని, యాజమానులు కార్మికులకు తప్పకుండా పిఎఫ్ చేయించాలని, ప్రమాదవశాత్తు కార్మికులకు ఏదైనా ప్రమాదం జరిగినట్లయితే వారి కుటుంబం రోడ్డున పకుండా పిఎఫ్ భద్రత ఇస్తుందని అన్నారు. పిఎఫ్ పెన్షన్ దారులు జీవన్ ప్రమాణం తీసుకోవాలని, ఈసిఆర్ ఎన్రోల్మెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో తెలంగాణ హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎ.వెంకట్ రెడ్డి, జంగా సంపత్, పిఎఫ్ సంబంధిత అంశాలపై సందేహాలను నివృత్తి చేస్తూ పలు అంశాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి జంగా సంపత్ యాదవ్, ఉపాధ్యక్షులు చిట్టబోయిన మోహన్, డైరెక్టర్లు పాలేటి వెంకటేష్, శ్రీశైలం, దాగటి రవి, పెద్ద మనుషులు సలేంద్ర రాజు, తోకల సతీష్, తోకల వెంకటేష్, అధిక సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ట్రినిటి డిప్లమా విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న డిప్లమా విద్యార్థులు బాలురు, బాలికలు ఈ నెల 22, 23న జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ సందర్భంగా వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా, అందులో కబడ్డీ పోటీల్లో పాల్గొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండోస్థానంలో గెలిచి రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి నెల 2, 3 వరకు జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ట్రినిటి విద్యా సంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ట్రినిటి విద్యా సంస్థలో చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతను ఇస్తామని, ఆటలు ఆడటం ద్వారా విద్యార్థులలో మానసిక ఉల్లాసం పెరిగి చదువు పట్ల ఆసక్తి పెంపొందించడం కోసం ఇది దోహద పడుతుందని, విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడాలని ఆకాంక్షించారు. అనంతరం డిస్టిక్ లెవెల్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్ నిర్వహకులచే ట్రోఫీలు, బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్



డాక్టర్ మణిగణేష్, అకాడమీక్ డైరెక్టర్ అశోక్ కుమార్, ఎవో సురేష్, నటరాజన్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

# నేటి నుంచి మండలంలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలో నేటి నుంచి ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నిర్వహణకు అధికారులు రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా పాలకుర్తి మండలంలో అన్ని గ్రామాల్లో ఏర్పాట్లను పూర్తి చేశారు. గురువారం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి రామగుండం శాసన సభ్యుడు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ హాజరు కానున్నారు. పాలకుర్తిలో గానీ, రామారావుపల్లెలో జరిగే ప్రజా పాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యే అవకాశాలున్నాయి. షెడ్యూల్ ప్రకారం అధికారులు గురువారం ఈసాలతక్కళపల్లి, కొత్తపల్లి గ్రామాల్లో ప్రజా పాలన సభలను నిర్వహించనున్నారు. మిగతా గ్రామాల్లో రేపటి నుంచి దరఖాస్తులను ప్రజా పాలన సిబ్బంది ఇంటింటికి అందజేయనున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు ఒకే దరఖాస్తు ఉండటం గమనార్హం. ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు తమ ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు పేర్కొంటున్నారు. పాలకుర్తి మండలంలో జరిగే ప్రజా పాలన సభలను ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి తహశీల్దార్ జ్యోతి, ఎంపిడిఓ లలిత సమన్వయం చేయనున్నారు.

# గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని వెంపల్లి గ్రామానికి చెందిన కలాలి ఎల్లవ్వ(80) అనారోగ్యం కారణంగా బుధవారం మృతి చెందగా మృతుని కుటుంబానికి గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో రూ.10వేలను మంగళవారం అర్థిక సాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిట్ల సరోజన, వార్డు సభ్యులు రూప, కారోబార్ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి

గోదావరిఖని, ప్రభాతవార్త.



విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఎబివిపి పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గోదావరిఖని ఆర్టీసీ డిపో మెనేజర్‌కు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఎబివిపి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు బస్సుల వల్ల సమస్యలు ఎదుర్కొంటున్నారని, బస్సులు సమయానికి రాక కళాశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, అదేవిధంగా సామర్థ్యానికి మంచి ప్రయాణం చేస్తున్నారని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రయాణికుల ప్రాణాలు దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల కళాశాల సమయం దృష్టిలో పెట్టుకొని సరైన సమయానికి బస్సులు నడపాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా సామర్థ్యానికి మించిన ప్రయాణం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున బస్సుల సంఖ్య పెంచాలని, విద్యార్థులకు ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, నాయకులు రవి కుమార్, శశి కుమార్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం కార్పొరేషన్ 30వ డివిజన్ మల్లికార్జున్ నగర్‌కు చెందిన పల్లె గంగ రాజు బుధవారం మరణించగా, విషయం తెలుసుకున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ సతీమణి మనాలీ రాజ్‌ఠాకూర్ యువ నాయకుడు నెలకంటి రాము ద్వారా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం అందజేశారు. మృతదేహానికి ముందుగా నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడి పూజ

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో మహా పడి పూజ, శ్రీ మహా గణపతి హోమ మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడి పూజ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి దీక్షా స్వాములు రంగు శ్రీనివాస్, మందల సత్య నారాయణ రెడ్డి, బొంకూరి బాబ్జీ, కాంగ్రెస్ పార్టీ పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని ఇందిరాభవన్‌లో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిని కలిసిన గ్రామ పంచాయతీ సెక్రటరీ అధికారులు.ప్రభుత్వం అమలు చేయాలని తలపెట్టేటువంటి సంక్షేమ కార్యక్రమాలలో రెవెన్యూ శాఖ పంచాయతీ శాఖ ప్రధాన పాత్ర పోషించపడు తుందని చెప్పక తప్పదు అన్నారు.ప్రభుత్వ ఉద్యో గస్తులు పాలన అధికారులు ఎవరైనా ప్రభుత్వ ఆలోచన విధానానికి అనుగుణంగా వారి బాధ్యతలు నిర్వహిం చాల్సి ఉంటుంద న్నారు.గత ప్రభుత్వం ఆలోచన విధా నానికి అనుగు ణంగా నిధులు నిర్వహించిన అప్పటికీ ప్రస్తుత ప్రభుత్వ ఆలోచన విధానం నిరుపేదల సంక్షేమ మహిళలు ఆడబిడ్డల సంక్షేమం ప్రధానమన్నారు.గత దశాబ్ద కాలం నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తదుపరి నూతన రేషన్‌కార్డు జారీ ప్రక్రియ పూర్తిగా నిర్లక్ష్యం అయిపోందన్నారు.ప్రభుత్వం అమలుచే తలపెట్టే అటువంటి ఏ సంక్షేమ కార్యక్రమం అయినా ప్రధానం రేషన్‌కార్డు అని చెప్పకతప్ప దన్నారు.రేషన్‌కార్డు కలిగి లేనటువంటి వారు వ్యక్తిగతంగా వారి యొక్క ధరఖాస్తు అర్హత సూచిస్తూ రేషన్ కార్డు కోసం ధరఖాస్తు చేసుకునే అవకాశం కలిగి ఉంటుందన్నారు.రేషన్‌కార్డు,పెళ్లికి కల్పించే అటువంటి ఆర్థికసాయం అందులో పేర్కొనబడలేదన్నారు.6 గ్యారంటీ పథకాలు మాత్రమే కాకుండా ఈ 6 గ్యారంటీ పథకాలను ధరఖాస్తుకు నమూనా ముద్రించడం జరిగిందన్నారు.6 గ్యారంటీ పథకాలలో పేర్కొనని అటువంటి ఏది అయిన లబ్ది ఆశించినయితే విడిగా ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నటువంటివి మీరు గ్రామాల్లో తెలియజేయండి అని అధికారులకు సూచించారు ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి.

# ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు -నేటి నుండి 6వరకు గ్రామాల్లో గ్రామ సభలు**

**-అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలి.**

**-మహముత్తారం యంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

మహముత్తారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుండి నిర్వహించనున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్ రావు, యంపిడిఓ పెద్ది ఆంజనేయులు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని పంచాయతీ కార్యదర్శులకు నేటి నుండి జరుపనున్న ప్రజాపాలన కార్యక్రమంపై అవ గాహన కల్పించేందుకు మండల ప్రత్యేకాది .కారి వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం చేపట్టేటువంటి ప్రజాపాలన కార్యక్రమాన్ని అందరూ విజయ వంతం చేయాలని అన్నారు. నేడు మండల ంలోని ప్రేంనగర్, సింగంపల్లి, రెడ్డిపల్లి, వజి నేపల్లి, మహబూబ్‌పల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. గ్రామసభలో టెంట్, మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. అనంతరం యంపిడిఓ పెద్ది ఆంజ నేయులు మాట్లాడారు. నేటి నుండి జనవరి 6వరకు గ్రామంలో దరఖాస్తులు స్వీకరించ బడుతాయని చెప్పారు. నిర్ణయించిన స్థలంలో గ్రామపంచాయతీ సిబ్బంది కౌంటర్‌లలో ఉచితంగా దరఖాస్తులు సంఫరా చేస్తారని తెలి పారు. ఏ దరఖాస్తు చేసినా ఆధార్‌కార్డు, తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ కాఫీ తప్పనిసరిగా జత చేయాలన్నారు. ఒక కుటుంబానికి ఒకే దరఖాస్తు సమర్పిం చాల న్నారు. మహాలక్ష్మీ పథకం కొరకు గ్యాస్ కనెక్షన్ నెంబర్, సరఫరా చేసే కంపెనీ పేరు, సంవత్సరానికి ఎన్ని సిలీండర్లు వాడుతున్నారు అనే వివరాలు కావాలన్నారు. రైతు భరోసా పథకం కొరకు రైతు అయితే పట్టాదారు పాస్ పుస్తకం నెంబర్లు సాగు చేస్తున్న భూమి విస్తీర్ణం, సర్వే నంబర్లు కావాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు కొరకు ఆధార్‌కార్డు, తెల్ల రేషన్ కార్డు కావాలని తెలిపారు. అమరవీరుల కుటుంబం అయితే అమరవీరుల పేరు, అమరులైన సంవత్సరం, యఫ్ఐఆర్ నెంబర్, డెత్ సర్టిఫికెట్ రెంబర్ కావాలన్నారు. ఉద్యమకారులైతే ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళితే జైలు పేరు స్థలం శిక్ష, శిక్షకాలం వివరాలు తెలుపాలన్నారు. గృహజ్యోతి పథకం కొరకు నెలకు ఎన్ని యూనిట్‌లు వాడుతున్నారు. 100,200 ఆపైన గృహ వినియోగం విద్యుత్ మీటరు కనెక్షన్ నెంబర్ కావాలన్నారు. చేయూత పథకం కొరకు ఫించన్ వచ్చే వారు అవసరం లేదన్నారు. వికలాంగులు అయితే సదరన్ సర్టిఫికెట్ సంఖ్య కావాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు పైన తెలిపిన వివరాలు తప్పని సరిగా వెంట తెచ్చుకోవాలని గ్రామాల్లో ప్రచారం చేయాలని సూచించారు. బుధవారం రాత్రి నుండే గ్రామంలో దండోరా ద్వారా టాంటాం వేయించాలన్నారు. దరఖాస్తులు స్వీకరించు స్థలంలో టెంట్, కుర్చీలు, టేబుల్‌లు, మంచినీరు ఏర్పాటు చేయాలన్నారు. కౌంటర్ సిబ్బదంఇకి భోజన వసతి కల్పించాలన్నారు. ఉదయం 8గంటల లోపు కౌంటర్లో కేటాయించిన సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. ఎవరు ఏదరఖాస్తు ఇచ్చినా తీసుకోవాలన్నారు. ప్రతి కౌంటర్‌లో స్వీకరించినా దరఖాస్తులు ఒక రిజిష్టర్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు దరఖాస్తులు స్కాన్ చేసి సేవ్ చేయాలన్నారు. సాయంత్రం 4గంటల లోపు ఎన్ని దరఖాస్తులు వచ్చినది రిపోర్ట్ యంపిఓకు రిపోర్ట్ చేయాలన్నారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు పూర్తి బాధ్యత వహించాలన్నారు. పైన తెలిపిన సూచనలు పాటించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కార్యక్రమం దిగ్విజయం చేయవలసిందిగా కోరారు. ఈకార్యక్రమంలో తాసీల్దార్ డి.శ్రీనివాసరావు, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాస్ రావు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రజాపాలనను విజయవంతం చేయాలి

**-జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ**

చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటరీ సంక్షేమ పథకాలు నేటి నుండి జనవరి 6వరకు ప్రజాపాలన పథకాలను సమర్థవంతంగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి, జడ్పీసిఈఓ విజయలక్ష్మీ కోరారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యా లయంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు ప్రజాపాలన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి, జడ్పీ సిఈఓ విజయలక్ష్మీ పాల్గొని మాట్లాడారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాలు అభయ హస్తం, మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, యువ వికాసం, ఆరు పథకాలకు అర్హులైన వారందరి దరఖాస్తులను స్వీకరించి పరిశీలించాల న్నారు. కార్యక్రమంలో చిట్యాల యంపిడిఓ వి.రామయ్య, తాసీల్దార్ సుమన్, ఎస్సై రమేష్, యంపిఓ రామకృష్ణ, పిఆర్ ఏఈ రవికుమార్, మండల అధికారులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యేను కలిసిన ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్‌ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జగిత్యాల ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సి పల్,ఉపాధ్యాయులు.

# ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహనా సదస్సు

**-కాటారంలో ఐదు గ్యారంటీలపై అధికారులకు అవగాహన**

కాటారం, డిసెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తంలో భాగంగా ఐదు గ్యారంటీలపై బుధవారం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 10:30నిమిషాలకు కార్యాలయంలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు తెలంగాణ ప్రభుత్వం నేటి నుండి జనవరి 6వరకు మహాలక్ష్మీ, రైతు భరోసా, గృహజ్యోతి, ఇంది రమ్మ ఇండ్లు, చేయూత పథకముల కొరకు ప్రతి గ్రామ పంచాయతీ యందు గ్రామసభ, దరఖాస్తు స్వీకరణ కోసం ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రెవెన్యూ డివిజన్ అధికారి నారాయణపాల్గొన్నారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, మండల ప్రత్యేకాధికారి సంజీవ రావు, మండల పంచాయతీ అధికారి ఆర్.ఉపేంద్రయ్య, తాసీల్దార్ నాగ రాజు, కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్‌రావు, ఎస్ఐ మ్యాక అభినవ్, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, టీమ్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రయివేటు వాహనాల యూనియన్ ఆధ్వర్యంలో రాస్తారోకో

చిట్యాల, డిసెంబర్ 27, ప్రభాతవార్త

ప్రయివేటు వాహనదారుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఆదర్శ ఆటో, జీప్ యూనియన్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా యూని యన్ అధ్యక్షులు మాసు రాజయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సులలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంలో మహిళలకు ఉచిత పథకాన్ని రద్దు చేయాలని కోరారు. బస్సులలో ఉచిత ప్రయాణం వల్ల ప్రయివేటు వాహనాల యాజమానులు కూలీ రాక రోడ్డు పాలయ్యామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మహ లక్ష్మీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఆటో క్యాబ్ యాజమానులకు నెలకు రూ.10వేలు అందించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ప్రయివేటు వాహనాల డ్రైవర్లు అన్నం రఘు, ఓదెల శ్రీమరి, గిన్నారపు రాజ్ కుమార్, మహేష్, గుర్రం భద్రయ్య, పిట్టల రవి, బండి సారంగం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను అర్హులకు అందించాలి

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 27 (ప్రభాతవార్త



పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా అధికారులు పాటుపడాలని మండల స్పెషల్ ఆఫీసర్ మాన్య నాయక్ కోరారు. ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం ఎంపిడిఓ కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు చేపట్టిన గ్రామ సభలను జయప్రదం చేయాలని కోరుతూ అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జయపాల్‌రెడ్డి, ఎంపిడిఓ రాములు, ఎస్ఐ, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, వివికెలు తదితరులున్నారు.

## బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం : ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్

సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్, 27 (ప్రభాతవార్త



నారాయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలో ఇటీవల విద్యుదాఘాతానికి గురై ఇల్లు దగ్గమైన నిరుపేదను ఆదుకోవడానికి గుడిమల్కాపురం ఎంపిటిసి శివరాత్రి కవిత సాగర్ మానవత్వాన్ని చాటుకున్నారు. తనవంతు సహాయంగా రేకులతో ఇంటి నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను బుధవారం ఆ కుటుంబాన్ని పరమార్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ జక్కర్ల పాపయ్య, ఉప సర్పంచ రాజు, ఎంపిటిసి దోటి జంగయ్య, జినుకల యాదయ్య, గడ్డం మురళీధర్ రెడ్డి, తంగెళ్ల సత్తయ్య, రాజు, రాజశేఖర్, స్వామి తదితరులున్నారు. అదే విధంగా టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ తనవంతు సహాయంగా సమకూర్చిన బియ్యం, నిత్యవసర సరుకులను టిడిపి నాయకులు దుబ్బాక స్వామి, వివిళ్ల సత్తయ్యలు అందజేశారు.

## ప్రజా పాలన కార్యక్రమంపై అవగాహన

చిట్యాల, డిసెంబర్ 27,(ప్రభాతవార్త:



ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ప్రజాపాలన కార్యక్రమం సన్నాహక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ అవగాహన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం గ్యారంటీ పథకాలు, మహాలక్ష్మి,రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలు అమలు చేయుటకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రాగ్యా నాయక్, కమీషనర్ రందుర్గారెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

# నేటినుంచి ప్రజా పాలన

చండూరు,27డిసెంబర్,(ప్రభాతవార్త:

మండలంలోని అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో 28వ తేది గురువారం నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన నిర్వహించి 6 గ్యారెంటీల ధరఖాస్తులు స్వీకరించనున్నారు. గురువారం చండూరు మండలంలోని తాస్కానిగూడెం,జోగుగూడెం,పడమటితాళ్ల మూడు గ్రామ పంచాయతీలో అధికారులు ధరకాస్తులను స్వీకరిస్తారు.ఇందిరమ్మ అభయ హస్తం కింద మహాలక్ష్మి పథకంలో ప్రతి పేద మహిళకు నెలకు 25వందల రూపాయలు,, 500లకే గ్యాస్ సిలిండర్, రైతుభరోసా సంవత్సరానికి 15వేలు, కౌలు రైతులకు 15వేలు, రైతు కూలీలకు 12వేలు, చేయూత ఫించన్లు 4 వేల రూపాయలనుండి 6వేల వరకు, గృహజ్యోతి పథకంలో ప్రతి కుటుంబానికి 2వందల యూనిట్ల ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు, ఇల్లులేని ప్రతి పేద కుటుంబానికి 5లక్షలు, తెలంగాణ ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం పథకాల ధరఖాస్తులను అధికారులు ప్రతి వార్డు, ప్రతి గ్రామంలోని పేద మధ్య తరగతి ప్రజల వద్దకు వెళ్లి ధరఖాస్తు ఫారంలు నింపి తిరిగి తీసుకోనున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ఈ ధరఖాస్తుల స్వీకరణ చేపడుతున్నారు.

## అక్రమ మద్యం పట్టివేత,కేసు నమోదు

చండూరు రూరల్,27డిసెంబర్,(ప్రభాతవార్త:

చండూరు మండలం చామలపల్లి గ్రామంలో అక్రమంగా బెల్టు షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తుండగా పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టి మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకుని ,వారిపై కేసు నమోదు చేశారు. మండలంలోని చామలపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్దంగా అలిశెట్టి భిక్షమయ్య బెల్టు షాప్ నడుపుతూ మద్యం విక్రయిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు స్థానిక ఎస్ఐ ఉప్పు సురేష్ తన సిబ్బందితో తనిఖీలు చేపట్టి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని,అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా బెల్టు షాపు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఎవరైనా అక్రమంగా బెల్టుషాపులు నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

## చికిత్స పొందుతూ ఒకరు మృతి

కోదాడ రూరల్, డిసెంబర్ 27 (ప్రభాతవార్త

ఈ నెల 26న మండల పరిధిలోని దొరకుంట శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు రూరల్ ఎస్ఐ బి. సాయిప్రశాంత్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అనంతగిరి మండలం తమ్మరబండపాలెంకు చెందిన వాంకుడోతు భిక్షం(46) ఆయన తమ్ముడు వాంకుడోతు శివ ఇద్దరు కలిసి ద్విచక్రవాహనంపై రాడ్ బెండింగ్ పని నిమిత్తం చిమిర్యాల గ్రామానికి వెళ్తుండగా దొరకుంట గ్రామ శివారులో జాస్పర్ షోరూమ్ వద్దకు రాగానే వెనుక నుండి వేగంగా వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వాంకుడోతు భిక్షం ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుని భార్య వాంకుడోతు కళ్యాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## రెడ్డి మంగమ్మ మృతి బాధాకరం

-రమావత్ రవీంద్ర కుమార్

చింతపల్లి (ప్రభాతవార్త:

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డి సైదులు మునిరాజ్ తల్లి రెడ్డి మంగమ్మ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావతన రవీంద్ర నాయక్ అన్నారు. బుధవారం ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు సోనగంటి గోవర్ధనాచారి, సొసైటీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల పురుషోత్తం రెడ్డి, మర్రి రామారావు, సిమర్ల శ్రీను యాదవ్, దాసరి తిరుపతయ్య, దాసరి ముత్తయ్య, రాశిక పాండయ్య, మొరుపోజు రాజు, వీరమల్ల వెంకటయ్య, వీరమల్ల జగదీష్ గౌడ్, ఉడుత శంకర్ యాదవ్, మెరిక శంకర్ రెడ్డి, పరమేష్, శివర్ల రమేష్, పంబాల చెన్నయ్య, గుణమోని మల్లేష్, సంగ సత్తయ్య, రెడ్డి గాలయ్య, రాశిక రామలింగం, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హోళియా దాసరి సంఘం ఆధ్వర్యంలో శ్యామ్‌గౌడ్‌కు సత్కారం

బీబీనగర్, డిసెంబర్, 27 (ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో హోళియా దాసరి సంఘానికి డిసిసి నాయకులు పోట్లోళ్ల శ్యామ్‌గౌడ్ తనవంతు సహాయంగా సొంత నిధులతో బోరు వేయించి మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి సహకరించిన శ్యామ్‌గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండారి ఆగమయ్యగౌడ్, రక్షని కృష్ణ, అంబటి చంద్రయ్య, టంటం యాదగిరి, సిద్దగోని శ్రీకాంత్‌గౌడ్, బండారి వెంకటస్వామి, టంటం వెంకటనర్సు, తిరుపతి ఎల్లయ్య, రెంద్ల శంకర్, పోట్లోళ్ల అశోక్, బుయ్య సంతోష్‌గౌడ్, శ్రీనివాస్, సురేష్, శివ, లాలయ్య, మధు తదితరులున్నారు.

## వైభవంగా శ్రీఅయ్యప్ప స్వామి మహా పడిపూజ

మునుగోడు డిసెంబర్ 27 (ప్రభాతవార్త



మునుగోడు మండలకేంద్రంలోని శ్రీరేణుక ఎల్లమ్మ దేవాలయం ఎస్సీకాలనీలో పోలె వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్ప స్వామి మహాపడిపూజను బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతిపూజ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి పూజ,అమ్మవారి పూజ నిర్వహించి అష్టో త్తర శతనామావళి, ధూపం,నైవేద్యం,కర్పూరహారతి నిర్వహించి 18కలశాల పూజచేసి శ్రీఅయ్యప్పస్వామికి 18రకాల అభిషే కాలను చేశారు. పడిపూజ కార్యక్రమం,మంత్రపుష్పం, ఆత్మప్రదక్షణ, శ్రీఅయ్యప్ప స్వామి శరణుఘోష,భూతనాథ స్తోత్రరత్నావళి,మంగళహారతి నిర్వహించారు.కంజర శ్రీను గురుస్వామిచే పంచగిరిష భజనబృందంతో,ఆట పాటలతో ఈ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణంతో మార్మోగింది. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు.అనంతరం ఉప సర్పంచ్ పందుల పవిత్ర శ్రీను ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహాపడి పూజదాతలు పోలెరాజు, పురుషోత్తం ,నాగరాజు, సంపత్‌కుమార్, స్వామి,అశోక్‌కుమార్, లింగస్వామి, ప్రేమలత,రేణుక, భాస్కర్,యాదయ్య, ఆలయపూజారులు శ్రీకాంతాచార్యులు,శ్రీనివాసాచారి, అయ్యప్పస్వాములు రమాశంకర్, లింగస్వామి, లక్ష్మణ్,శివయ్య, అశోక్, రాజేష్, నరేష్, సుధాకర్, రంజిత్, రవివర్మ, లోకేష్, మణికంఠ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రజాపాలన దరఖాస్తులు ప్రారంభం

చిట్యాల, డిసెంబర్ 27, (ప్రభాతవార్త:

ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఎంఆర్ఓ దశరథ తెలిపారు. నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం తలపెట్టిన 6 గ్యారంటీల పథకం అమలు కోసం లబ్దిదారులు పథకాలను సంబంధించిన అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి గ్రామంలో కేటాయించిన తేదిలలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని ఆయన ప్రజలకు వివరించారు. దరఖాస్తు స్వీకరణ కోసం తహశీల్దార్, ఎంపిడివోల ఆధ్వర్యంలో రెండు టీంలను ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు ఆయన తెలిపారు. కౌంటర్ల వారిగా సిబ్బందిని కేటాయించినట్లు, కేటాయించిన గ్రామంలోని ప్రతి రోజు విధులు నిర్వహిస్తారని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# జూలపల్లి పోలీసు స్టేషన్‌ని తనిఖీ చేసిన పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేష్

జూలపల్లి,(ప్రభాతవార్త) :

జూలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం రోజున వార్షిక తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లో ఉన్న అన్ని రికార్డ్స్,కేసు ఫైల్స్,తనిఖీ చేస్తు పెండింగ్‌లో ఉన్న కేసు వివరాలు అడిగి అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీ సాయంతో ఎటువంటి క్లిష్టతరమైన కేసులనైనా త్వరగా పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఏసీపీ మహేష్ అన్నారు. అదేవిధంగా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎక్కువగా నమోదయ్యే కేసుల వివరాలు కూడా అడిగి తెలుసుకున్నారు. అధికారులతో కలిసి పోలీస్ స్టేషన్ ఆవరణ,పరిసరాలు పరిశీలించడం జరిగింది. రిసెప్షన్,బ్లూ కోల్ట్,క్రైమ్ టీం,కోర్ట్ డ్యూటీ ఆఫీసర్,స్టేషన్ రైటర్,క్రైమ్ రైటర్,( పాసెస్, సమన్స్,వారెంట్స్ ఆఫీసర్,సెక్షన్ ఇంచార్జ్,టెక్ టీం,ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్,ఎస్ హెచ్ ఓ వర్టికల్ పనితీరుని సిసి టిఎన్ఎస్,టెస్ డాటామ్ అప్లికేషన్ల పనితీరుని తెలుసుకొని సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ చట్టపరిధిలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తూ ప్రజలు మన్ననలు పొందాలని సూచించారు. 100 డయల్ ఫిర్యాదులపై తక్షణమే స్పందన



ఉండాలని,బీట్లు,పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని అన్నారు. రోడ్డు భద్రత,సైబర్ నేరాలపై,గంజాయి మత్తు పదార్థాలు పైనా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏసీపీ ఎడ్ల మహేష్ వెంట సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్,ఎస్ఐ వెంకటకృష్ణ ఉన్నారు.

# ప్రజాపాలన పై అవగాహన సదస్సు

జూలపల్లి,(ప్రభాతవార్త) :



జూలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం రోజున ప్రజా పాలన కార్యక్రమమునకు సంబంధించి మహాలక్ష్మీ పథకం,రైతు భరోసా పథకం,గృహ జ్యోతి పథకం,ఇందిరమ్మ ఇండ్ల పథకం,చేయూత పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో టెంటు,వీల్ చైర్స్,త్రాగునీరు లాంటి సౌకర్యాలు అందించాలని ఎంపీడీవో వేణుగోపాలరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రంగారెడ్డి,డిఇఓ మాధవి,తహసీల్దార్ బషీరుద్దీన్,ఎంపీఓ కిరణ్,ఏవో ప్రత్యూష,ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీ,పంచాయతీరాజ్ ఏఈ సువిశాల,విద్యుత్‌శాఖ ఏఈ అశోక్,గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు,పంచాయతీ కార్యదర్శులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు నిరుపేదలకు అందేలా కృషి చేయాలి

ఎలిగేడు,(ప్రభాతవార్త) :

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో పేదలకు అందేలా ప్రజాప్రతినిధులు,అధికారులు కృషి చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. బుధవారం ఎలిగేడు మండల కేంద్రంలోని మధుర ఫంక్షన్ హాల్ లో 46 మంది లబ్ధిదారులకు 46 లక్షల 536 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు గ్యారెంటీలు అమలుచేశామన్నారు.మిగతా గ్యారంటీలు ప్రభుత్వం అమలు చేయడానికి సిద్ధమవుతుందని తెలిపారు. 59వ జీవో కింద దరఖాస్తు చేసుకున్న వారికి గత ప్రభుత్వం లబ్ధిదారులను ఇబ్బంది పెట్టిందని కాంగ్రెస్ ప్రభుత్వం 59వ జీవనం రద్దు చేస్తుందని లబ్ధిదారులు ఆందుళన చెందవలసిన అవసరం లేదన్నారు. నేను ఎన్నికల హామీలు ఇచ్చిన పోలీస్ స్టేషన్ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. మండల అభివృద్ధిలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు. శాసనసభ్యునిగా గెలిచి మొదటిసారి ఎలిగేడు మండల కేంద్రానికి రావడంతో నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తానుపర్తి స్రవంతి,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్



మండిగా రేణుక,తహసీల్దార్ స్వర్ణ,సర్పంచులు సిం ధుజ ,కావేరి ,వెంకటేశ్వరరావు,దుగ్యాల శ్వేత, సంతోష్‌రావు,సింగిరెడ్డి,ఎల్లవ్వ,మాడ కొండల్‌రెడ్డి,ఐలయ్యయాదవ్,విజయేందర్‌రెడ్డి,ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి,నాయకులు రెడ్డి,రంగు శ్రీనివాస్,బూర్ల వెంకట సత్యం,మామిడాల రమేష్,సింగిల్ విండో డైరెక్టర్ వెంకటరెడ్డి,మాజీ సర్పంచ్ పరశురాములుగౌడ్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రామచంద్రరెడ్డి,వెంకటేష్‌గౌడ్,అశోక్‌రెడ్డి,రియాజ్,కొండయ్య,మోహన్‌రెడ్డి,తిరుపతిగౌడ్‌లతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా పాలనపై అవగాహన సమావేశం

ఎలిగేడు,(ప్రభాతవార్త) :




ఎలిగేడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ప్రజాపాలనపై అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.మహాలక్ష్మీ పథకం రైతు భరోసా పథకం గృహ జ్యోతి పథకం ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక పై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ ఎంపీడీవో తహసీల్దార్‌లతో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతిపిత విగ్రహ ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని కేంద్ర ప్రాథమిక పాఠశాలలో బుధవారం వాసవి,వనిత క్లబ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహాన్ని వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అసువులుబాసిన అనేకమంది మహనీయు ల జీవిత చరిత్రలను నేటితరం విద్యార్థులకు అవగాహన కలిగించేలా ఉపాధ్యాయులు బోధించాలన్నారు.నిరుపేద విద్యార్థినీ విద్యార్థుల విద్యాభివృద్ధికి వా సవి క్లబ్ సహకారం అందిస్తుందన్నారు.పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం స్టడీచైర్‌లను అందజేస్తామన్నారు.అలాగే 10వతరగతిలో 10/10 సాధి ంచిన విద్యార్థులకు వాసవిక్లబ్ డి స్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ రాచకొండ శ్రీనివాసరావు రూ.2వేలు,క్లబ్ ఆధ్వర్యంలో సిల్వర్ కాయిన్లు ప్రోత్సాహకంగ అంది స్తామని సభలో ప్రకటించారు.మొదట గాంధీజీ విగ్రహావిష్కరణ చేసిన అనంతరం పూలమాలలువేసి నివాళులర్పించారు.విద్యార్థినీ,విద్యార్థులకు మిఠాయి లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణకుమారి,డి స్ట్రిక్ట్ జాయింట్ సెక్రటరీ రాచకొండశ్రీనివాసరావు,వా సవి



వనిత క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్,వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు,సెక్రటరీలు గజ్జల కోటేశ్వరరావు,పాలిశెట్టి సంధ్య,సభ్యులు ఊటుకూరు నట రాజ్,పాల్వాయి గోపాలకృష్ణ,పోతుగంటి సత్యనారాయణ,నీలా రా మ్మూర్తి,గరిణె ప్రసాద్,రాచకొండ నాగలక్ష్మి,మాశెట్టి సైదయ్య,తడకమళ్ల పరమేశ ం,మురారిశె ట్టి రమేష్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఒగ్గు రమేష్,ఉపాధ్యాయినీ ఉపా ధ్యాయులు వై.నరసకుమారి,చల్ల ప్రభాకర్‌రెడ్డి,కురువెల్ల శ్రీనివా సరావు,విజయ,అన్నపూర్ణ,భూదేవమ్మ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎంఎంసి పాలకవర్గ సమావేశం

జగిత్యాల టౌన్,(ప్రభాతవార్త) :

జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ సమావేశం 2 నెలల ఆదాయ వ్యయాలపై చర్చ, చైర్‌పర్సన్ నక్కల రాధ రాజీనామా చేసినందున వైస్ చైర్మన్ అసిఫోద్దీన్‌కు ఇంచార్జీ చైర్మన్‌గా బాధ్యతలు ఇవ్వాలని కమిటీ తీర్మానం వైస్ చైర్మన్ అసిఫోద్దీన్,డైరెక్టర్లు దయాల మల్లారెడ్డి,గంగయ్య,లచ్చన్న,శారద నరేష్,రా జేష్,సురేష్, ౧ హాజరయ్యారు.

# నేటి నుంచి జనవరి 6వరకు ప్రజాపాలన

## -లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత ్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6గ్యారంటీల అమలుకోసం నేటి నుండి జనవరి 6వరకు గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి దరఖాస్తులను స్వీకరించనున్నారు.వీటికి అధికారులుగా మండలానికి తహసీల్దార్ సురగి సైదులు,ఎంపిడివో ఎన్.శంక ర్‌రయ్య,మున్సిపాలిటీలో 15వార్డ్‌లకు ఇంచార్జ్‌లుగా మున్సిపల్ కమీషనర్ నీలిగొండ వెంకటేశ్వర్లు,మేనేజర్ అశోక్‌రెడ్డిలు వ్యవహరి ంచనున్నా రు.నేరేడుచర్ల మండలం,పట్టణంలో అధికారులు దరఖాస్తుల సీ ్వకరణకు ఈ విధంగా షెడ్యూల్ ఖరారు చేశారు.నేరేడుచర్ల మండలంలో ఈనెల 28న బోడల్‌దిన్న,కందు వారిగూడె ం,బూర్గులత ండ,రోళ్లవారిగూడె ం,29న దిర్సించర్ల,పెంచికల్‌దిన్న,చిల్లేపల్లి, కల్లూరు,30న దావారం, సోమారం,వ ుకుందాప ురం,యల్లారం ,జనవరి 2న మేడార ం,వైకుంఠాపురం,బక్క య్యగూడెం,ఫత్తేపురం,3న పులగంబండతండ,నేరేడుచర్ల మునిసిపాలిటీ..ఈనెల 28న మున్సిపాలిటీపరిధిలో 1,2,3 వార్డులు,29న 4,5,6వార్డుల్లో,30న 7,8 వార్డులు,జనవరి 2న 3,10వార్డులు,3న 11,12 వార్డులు,4న 13వవార్డు,5న 14వార్డు,6న 15వవార్డులలో ప్రజాపాలన నిర్వహించి ఆరుగ్యారంటీలకు సం బంధించి ఆశావహులనుండి దరఖాస్తులు స్వీకరించి లబ్ధిదారులను ఎంపిక చేసి తుది జాబితాను ఉన్నతాధికారులకు పంపించనున్నారు.

# మున్సిపల్ వైస్‌చైర్మన్ గుండెపోటుతో మృతి

మిర్యాలగూడ క్రైం, డిసెంబర్ 27 ప్రభాతవార్త

మిర్యాలగూడ మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు)(52) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. జ్వరంతో బాధ పడుతున్న విష్ణుకు అకస్మాత్తుగా గుండె నొప్పి రాగా కుటుంబ సభ్యులు హుటాహుటిన పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలపగా, మృతదేహాన్ని బంగారుగడ్డలోని అయన నివాసానికి తరలించారు. సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు విష్ణు నివాసానికి వెళ్లి నివాళులర్పించి కన్నీటి పర్యమంతయ్యారు. విష్ణు భార్య కుర్రా చైతన్య 30వ వార్డు కౌన్సిలర్, ఒక కుమార్తెలున్నారు. విష్ణు మృతదేహానికి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్), మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, డిసిఎంఎస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ జడ్‌పి చైర్మన్ సిడి రవికుమార్, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంఎంసి చైర్మన్ యడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నల్లమోతు చైతన్య, విజం శ్రీధర్, గుడిపాటి సైదులుబాబు, పూనాటి లక్ష్మీనారాయణ, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కట్టబోయిన శ్రీనివాస్, సాధినేని శ్రీనివాస్‌రావు, సుంకరబోయిన అజయ్‌యాదవ్, పట్టణ కౌన్సిలర్లు, బిఆర్ ఎస్‌నాయకులు, ప్రజాప్రతినిధులు సందర్శించి నివాళులర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. ఈనెల 28న ఉదయం 9గంటలకు పట్టణంలోని బంగారుగడ్డ విష్ణు నివాసం నుండి మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు అంతిమయాత్ర ప్రారంభమై బాపూజీనగర్ స్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తెలిపారు.

# మంథనిలో కన్నుల పండువగా అయ్యప్పస్వామి శోభయాత్ర

## మండల పూజ ఉత్సవంలో అయ్యప్పల నృత్యాలు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని అయ్యప్పస్వామి దీక్షాపరులు బుధవారం కన్నుల పండువగా మండల పూజ ఉత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్పసా ్వమి నామస్మరణతో దీక్షాపరులు స్వామి వారికి ఉదయం ఆరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సా ్థనిక గోదావరినదిలో స్వామివారి ఉత్సవ విగ్రహానికి చక్రస్నానం కన్నుల పండువగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపైన స్వామివారిని పట్టణ పురవీధులగుండా శోబయాత్రను నిర్వహించారు. ఈ శోభయాత్ర ఎరుకల గూడెం, బస్టాండ , అంబేడ్కర్ చౌక్, గాంధీచౌక్, పెంజరుకట్ట, తమ్మిచెరువుకట్ట మీదుగా అయ్యాస్వామి దేవాలయానికి చేరుకుంది. ఈ సందర్భంగా అయ్యప్పసా ్వమి డిజె పాటలకు దీక్షాపరులు తన్మయంతో



నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటీ సభ్యులు ఒడ్నాల శ్రీనివాస్, ఎంఎస్‌రెడ్డి, భధ్రయ్యస్వామి, అయిలయ్యస్వామి, కృష్ణారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పూర్వ విద్యార్థి లింగంపల్లి గంగరాజు రెండవ, మూడవ తరగతి విద్యార్థులకు అందించిన గణిత బోధిని (ఎక్కాల పుస్తకాలను) ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మినారాయణ మాట్లాడుతూ గణితం నిత్య జీవితంలో ప్రతీ వ్యక్తికి ఒక భాగమని, గణితం నిత్య జీవితంలో విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. గణిత భావనలు, సామరా ్థ్యలు విద్యార్థుల్లో పెంపొందించే విధంగా ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని, విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపేది పుస్తకమేనని, పూర్వ



విద్యార్థి పాఠశాల ప్రగతికి తమవంతు సహకారాన్ని అందించాలని, తద్వారా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పూర్వ విద్యార్థులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, స్వప్న తదితరులున్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

## జడ్పిటిని నాగం కుమార్

చందుర్తి, ప్రభాతవార్త.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చందుర్తి జడ్పిటిసి సభ్యులు నాగం కుమార్ అన్నారు. ప్రజా పాలన గ్రామ సభల విజయవంతం కోసం చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడీవో రవీందర్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు, మండల స్థాయి అధికారులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలనే ఉద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాడని అన్నారు. ఈ సందర్భంగా చందుర్తి మండలంలో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి ఆరవ తేదీ వరకు ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ గ్రామ సభలకు ప్రత్యేక అధికారులను నియమించి, గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఈ నెల 28వ తేదీ ఉదయం మూడపల్లి, అనంతపల్లి, మధ్యాహ్నం నర్సింగాపూర్, ఆశిరెడ్డిపల్లి గ్రామల్లో గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. 29వ



తేదీన తిమ్మాపూర్, రామన్నపేట, చందుర్తి, 30వ తేదీన కట్ట లింగంపేట, జోగాపూర్, రామారావుపల్లె, రెండవ తేదీన ఎన్గల్, సనుగుల, కట్ట లింగంపేట, మూడవ తేదీన మల్యాల, దేవునిపల్లి తండా, కొత్తపేట, నాల్గవ తేదీన మర్రిగడ్డ, 5వ తేదీన లింగంపేట, ఆరవ తేదీన బండపల్లి గ్రామంలో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ గ్రామ సభలకు ప్రత్యేక అధికారులను నియమించి, గ్రామ స్థాయి ఉద్యోగులచే సమన్వయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ ప్రదీప్, ఐకెపి ఎపిఎం రజిత, వ్యవసాయాధికారి దుర్గారాజు, పంచాయతీ రాజ్ ఎఈ వెంకటేశ్వర్లు, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి పెళ్లికి అండగా పుస్తె మట్టెలు అందించిన ఎంపిపి

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్‌గ్రామానికి చెందిన ముక్క లక్ష్మి దేవయ్య దంపతుల కుమార్తె సంధ్య వివాహం బుధవారం ఉన్నందున నూతన వధువు పెళ్లికి అండగా పుస్తె మట్టెలను ముస్తాబాద్ ఎంపిపి జనగామ శరత్ రావు అందజేశారు. ఈ మేరకు పుస్తె మట్టెలను వధువు తల్లిదండ్రులకు వారి నివాసం వద్ద ఎంపిటిసి కంచం మంజూల, 7వ వార్డు సభ్యురాలు బద్దిపడిగె నవీన, టిఆర్ఎస్ సోషల్ మీడియా బద్ధి పడిగ నందు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి జనగామ శరత్ రావు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. గతంలో కూడా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు నిరుపేద యువతుల వివాహాలకు పుస్తె మట్టెలు, నిత్యవసర సరుకులు, చీరలు,



దుప్పట్లు, విద్యార్థులకు డ్రెస్సులు, బుక్స్, సైకిళ్లను పంపిణీ చేస్తూ ఎంతో మందికి అండగా, ఆదర్శంగా నిలిచారని పలువురు నాయకులు అన్నారు. ప్రజా సేవకుడు ఎంపిపి శరత్ రావుకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అయ్యప్ప భక్తుల శోభాయాత్ర

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలాధారణ భక్తులు బుధవారం బసంతనగర్‌లో పడి పూజ, శోభయాత్రను నిర్వహించారు. పలు గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలాధారణ భక్తులు స్థానిక బసంతనగర్ రామాలయంలో అయ్యప్పకు అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం స్థానిక పాత్రికేయుల సహకారంతో అన్నదానం నిర్వహించారు. సాయంత్రం పడి పూజ, భజన నిర్వహించారు. శోభయాత్ర సందర్భంగా అయ్యప్ప భక్తులు రంగులు జల్లుకుంటూ స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు గురుస్వాములతోపాటు స్థానిక పాత్రికేయులు హాజరయ్యారు.



# మంథని వార్త

# పలు కుటుంబాలను పరామార్శించిన శ్రీనుబాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని ఇటీవల మరణించిన పలు కుటుంబాలను దుద్దిళ్ల శ్రీనుబాబు బుధవారం పరామార్శించారు. పట్టణానికి చెందిన కెక్కెర్ల శంకర్‌గౌడ్ సంవత్సరీకానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామార్శించారు. అదేవిధంగా ఇటీవల రోడు ్డ ప్రమాదంలో ఒకేసారి మరణించిన అన్నదమ్ములు తాటి నవీన్‌గౌడ్, తాటి నాగరాజుగౌడ్ ల కుటుంబసభ్యులను పరామార్శించారు. శ్రీరాంనగర్‌కు చెందిన సుంకపల్లి వెంకట సుబ్బారావు మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామార్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, ఎంపిపి కొండ శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, కాంగ్రెస నాయకులు శశిభూషణ్‌కాచే, న్యాయవాది ముస్కుల సహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకకులు మాచిడి రవితేజగౌడ్, జాగరి సదానందం, మంతని సత్యం, గోటికార కిషన్, జనగామ నర్సింగరావు, ఎరుకల ప్రవీణ్, పార్వతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజా పాలన వార్డు సభలను జయప్రదం చేయండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి ప్రజా పాలన వార్డు సభలను జయప్రదం చేయాలని రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్ కోరారు. ప్రజా పాలన వార్డు సభలు గురువారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బంది, అంగన్‌వాడీ, మెప్మా సిబ్బంది, ఆర్‌పిలతో బుధవారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా పాలన వార్డు సభల లక్ష్యాన్ని, విధి విధానాలను వారు వివరించారు. దరఖాస్తులు సమర్పించడానికి విచ్చేసే వారికి తాగునీరు వసతి, కుర్చీలు, టెంట్ తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వార్డు సభకు ఒక రోజు ముందుగానే ఉచితంగా దరఖాస్తు ఫారాలు అందించి సభలో పూరించిన దరఖాస్తులతోపాటు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ తీసుకొని రశీదు అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రజా పాలన స్పెషల్ ఆఫీసర్ 2 డి.శ్రీనివాసులు, డిప్యూటీ కమీషనర్ త్రయంబకేశ్వర్ రావు, ఎస్‌ఇ చిన్నారావు, ఇఇ సుచరన్, డిప్యూటీ ఎంఆర్ఓ విజయ్ కుమార్, మెప్మా డిఎంసి రజనీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు తదితరులున్నారు.



# సానుకూల దృక్పథంతో పని చేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- ప్రజా పాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా మంత్రి, కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** సానుకూల దృక్పథంతో పని చేసి ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లోని ఆడిటోరియం హాల్‌లో రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా, బిసి, సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్‌లతో కలిసి ప్రజా పాలన గ్రామ, వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లాకు చెందిన రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్భఆబు మాట్లాడుతూ పాలనలో మార్పు కావాలని, ప్రజలు ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిందని, మారు కావాలని ఆకాంక్షించిన వారిలో ప్రభుత్వ ఉద్యోగులు సైతం అధిక సంఖ్యలో ఉన్నారని, ప్రజలు ఆకాంక్షించిన మార్పును వారికి అందించే దిశగా, పేద వాడి ముఖంలో



చిరునవ్వు వచ్చే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని, ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణపై ముందస్తుగా విస్తృత ప్రచారం కల్పించామని, దరఖాస్తు దారుడు ముందస్తుగానే దరఖాస్తు నింపి ప్రజా పాలన కార్యక్రమానికి వచ్చే విధంగా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు.

# ప్రజా పాలన ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ మీటింగ్‌లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ప్రజా పాలనపై బుధవారం జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజాప్రతినిధులు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాసన సభ్యుల సమావేశంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. అనంతరం కరీంనగర్ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన ముందస్తున్న సన్నాహక సమావేశంలో పాల్గొని, ప్రజా పాలన, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల అమలుకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించారు.




# రాజరాజేశ్వరీ ఆలయంలో మంత్రి పొన్నం పూజలు



తిమ్మాపూర్, ప్రభాత వార్త: తిమ్మాపూర్ మండలంలోని అలుగునూర్ గ్రామంలో గల రాజరాజేశ్వరీదేవి ఆలయంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మంత్రికి అమ్మవారీ ఆశీర్వచనాలతో పాటుగా తీర్ధ ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అద్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, ఒడారి ఎంపీటీసీ సభ్యులు కొత్త తిరుపతిరెడ్డి, బండారి రమేష్, మండల కోఅప్షన్ సభ్యులు తాజుద్దీన్, జిల్లా కార్యదర్శి మామిడి అనిల్ కుమార్, అధికార ప్రతినిధి గవ్వ రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు ఎస్ ఎల్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మామిడి నరేందర్ రెడ్డి, డీసీసీ ఆఫీస్ ఇన్ చార్జ్ గోపు మల్లారెడ్డి, అలుగునూర్ 8వ డివిజన్ అద్యక్షులు తమ్మనవేణి రమేష్ యాదవ్, నాయకులు ఎస్ కె. సాజిద్, బుధరాపు శ్రీనివాస్, శ్రీగిరి రంగారావు, ముంజ శ్రీకాంత్ గౌడ్, జాప ప్రశాంత్‌రెడ్డి, కుంబాల లింగయ్య, తొర్తి అరవింద్ తదితరులు

# విద్యార్థుల సమగ్రాభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**- ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి విద్య అందించడంతోపాటు వారి మానసిక, శారీరక ఎదుగుదల జరిగేలా చూడాలని, విద్యార్థులు సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, కిచెన్ గార్డెన్ పరిశీలించి, పాఠశాల పని తీరుపై ఉపాధ్యాయులతో సమీక్షించి, పలు సూచనలు చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ముచ్చటిస్తూ మనకు అందుబాటులో ఉన్న అంతర్జాలం వినియోగించి సమాజంలో వస్తున్న మార్పులు, మార్కెట్‌లో వస్తున్న కొత్త టెక్నాలజీ, నూతన ఉపాధి రంగాలు మొదలగు అంశాలను విద్యార్థులు తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూపాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం, కిచెన్ గార్డెన్ ఏర్పాటు, ఉన్నతి కార్యక్రమం, లక్ష్యం కార్యక్రమం అమలు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో చదివే విద్యార్థుల సమగ్రాభివృద్ధికి మనం బాధ్యత తీసుకోవాలని, ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట విద్యా శాఖ అధికారి డి.మాధవి, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సంబంధిత అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

# సింగరేణి ఆర్జీ 1లో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్యాం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి, సింగరేణి గుర్తింపు సంఘాల ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. బుధవారం రామగుండంలోని ఆర్జీ 1 ఏరియాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ తనిఖీ చేసి, పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ సింగరేణి కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు పకడ్బందీగా నిర్వహిస్తున్నామని, బుధవారం ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ అనంతరం కౌంటింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను కమ్యూనిటీ హాల్‌కు తరలించి, రాత్రి 7గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కౌంటింగ్ నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించిన




అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# విద్యార్థులకు అర్థమయ్యేలా బోధన చేయాలి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజిమిల్ ఖాన్

**ఎలిగేడు,ప్రభాతవార్త :** విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన చేయాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ అన్నారు. బుధవారం ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌ను సందర్శించి కిచెన్ గార్డెన్ పరిశీలించారు. ఉపాధ్యాయులతో పలు విషయాలపై అడిగి తెలుసుకున్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కొత్త టెక్నాలజీతో విద్యాబోధన చేయాలని అదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం పోస్టర్ కారంపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఉపాధ్యాయుడు బోధించవలసిన పాఠ్యాంశాలపై నెలవారి ప్రణాళిక తయారు చేసుకుని టిఎల్ఎం ప్రకారం బోధన చేయాలన్నారు. ప్రతి మూడో శనివారం పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేసి వారి పిల్లల ప్రోగ్రెస్ రిపోర్టు తల్లిదండ్రులకు అందజేయాలి అన్నారు. విద్యార్థులను సమీకృత జిల్లా కలెక్టరేట్ సందర్శన కోసం తీసుకురావాలని ఆహ్ ప్రదేశాలకు తీసుకుపోవడం వల్ల విద్యార్థులు ఉత్సాహంగా ఉండి చదువుల్లో రాణిస్తారని అన్నారు. వీరి వెంట డిఇఓ మాధవి, ప్రధానోపాధ్యాయుడు నరేంద్ర చార్యులతో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
జగిత్యాల జిల్లా : గొల్లపల్లి, బీర్‌పూర్, వెల్కటూర్, భీమారం
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్,
కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్,
హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364